# కర్నూలు । నంద్యాల
# వార్త

6 జనవరి 2023 | శుక్రవారం | పేజీలు 4


## సచివాలయ సిబ్బంది హాజరుపై దృష్టిపెట్టండి



- ఇళ్ళనిర్మాణాల లక్ష్యాన్ని సాధించండి
- రబీ ఈక్రాప్ బుకింగ్ వందశాతం పూర్తిచేయాలి
- విసిలో చీఫ్ సెక్రెటరీ డా.జవహార్‌రెడ్డి

**నంద్యాల, జనవరి 5, ప్రభాతవార్త:** గ్రామవార్డు సచివాలయల సిబ్బంది సెలవులను సంబంధిత శాఖల అధికారులే మంజూరు చేయాలి తప్పా ఎంపిడిఓలు కాదని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ జడ్పీ డిప్యూటి సిఇఒ సుబ్బారెడ్డిని అదేశించారు. గురువారం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జవహార్‌రెడ్డి రెవిన్యూ, వ్యవసాయ, అనుబంధ రంగాలు పశుసంవర్ధకం, ఆరోగ్యం, ఇళ్ళ నిర్మాణాలు, సచివాలయ సిబ్బంది పనితీరు, గడప గడపకుమన ప్రభుత్వం వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై విడియోకాన్ఫరెన్స్ లో చీఫ్ సెక్రెటరీ జవహార్‌రెడ్డి సమీక్షించారు. జేసి నిశాంతి, డిఆర్వో పుల్లయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాటా ్లడుతూ సచివాలయ సిబ్బంది అర్హతలేకున్నా ఇష్టం వచ్చిన రీతిలో సెలవుల్లో వెళ్తున్నారని నోటీసులు జారీచేసి విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న ఇళ్ళ కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసి ఉగాది నాటికి 5 లక్షల ఇళ్లు పూర్తికావాలని కలెక్టర్లను అదేశించారు. రైతులందరికి పిఎం కిసాన్ పథకం కోసం ఈకెవైసి తప్పనిసరి అన్నారు. గడప గడపకు మనప్రభుత ్వంలో మంజూరు అయిన పనులు పూర్తిచేయాలని అదేశించారు. జాతీయ రహదారులకు సంబందించి భూసేకరణ ప్రక్రియ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. వైయస్ఆర్ చేయూత పథకం కింద రుణాలు మంజూరు చేయించాలన్నారు. మెరుగైన ఆరోగ్యాన్ని ప్రజలకు అందించేందుకు ఫిష్ ఆంధ్ర ద్వారా ఫిట్ ఆంధ్రకు రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఆ లక్ష్యంగా అక్వాహబ్‌లు ఏర్పాటుచేయాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ..!

: కర్నూలు కలెక్టర్, ఎస్పీ, డిఆర్ఓ, ఐ అండ్ ఆర్ డిడి ప్రశంసలు



**కర్నూలు, జనవరి 5, ప్రభాతవార్త :** జాతీయ దినపత్రిక "వార్త" నూతన సంవత్సర క్యాలెండర్ను కర్నూలు జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు, ఎస్పీ సిద్ధార్థ కౌశల్, డిఆర్ఓ సత్యనారాయణ, ఐ అండ్ పీఆర్ డిడి తిమ్మక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ప్రతి బాగుందని వారు మెచ్చుకున్నారు. వార్తా దినపత్రిక పాఠకులకు అందిస్తున్న వార్తా కథనాల లాగే క్యాలెండర్ కూడా చూడచక్కగా ఉందని అధికారులు అభివర్ణించారు. అదే క్రమంలో మీడియా స్ఫూర్తిగా స్పోర్టివ్ గా కథనాలు రాసి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని వారు సూచించారు



## జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో.. రైతులు సుభిక్షం

- భూసమస్యలకు చెక్‌పెట్టేందుకే జగనన్న భూ శాశ్వత హక్కు రక్ష పథకం
- పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు : మంత్రి జయరాం



**దేవనకొండ, జనవరి 5, ప్రభాతవార్త** ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం మండలంలోని పొట్లపాడు గ్రామంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత హక్కు, భూ రక్ష పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో మంత్రి జయరాం మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాద యాత్రలో రైతులు పడుతున్న సమస్యలను తెలుసుకుని అత్యాధునిక పరిజ్ఞానంతో శాటిలైట్ ద్వారా భూసర్వేలు చేసి రైతుల భూ సమస్యలకు చెక్ పెట్టేందుకే వైఎస్సార్ జగనన్న భూ శాశ్వత హక్కు, భూ రక్ష పథకం తీసుకురావడం జరిగిందన్నారు. పొట్లపాడు గ్రామంలో 2238ఎకరాలకు గాను 777మంది రైతులకు మరియు ఎస్ తిమ్మాపురం రెవెన్యూకు చెందిన 918ఎకరాలకు గాను 167మంది రైతులకు భూ హక్కు పత్రాలను పంపిణీ చేశామన్నారు. ప్రతి గ్రామంలో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వైసిపి పాలనలో రైతేరాజుగా చెప్పుకోవడం గర్వంగా ఉందన్నారు. ఎమ్మిగనూరు నుండి పొట్లపాడు గ్రామానికి రాకపోకలు జరిగేందుకు వంతెన నిర్మించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఎస్‌సి కాలనీలో రూ.7లక్షలతో సిసిరోడ్లు వేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. గత తెదేపా ప్రభుత్వంలో వర్షాలు కురువక రైతులు అనేక కష్టాలు పడినప్పటికీ ఏ మాత్రం వారి భాదను అర్థం చేసుకోకుండ రైతన్నలను దగా చేసిందని విమర్శించారు. గత మూడున్నరేళ్లగా వైసిపి ప్రభుత్వంలో సంవృద్దిగా వర్షాలు కురిసి పంటలు ఆశాజనకంగా రావడం వల్ల రైతన్నలు మంచి దిగుబడులు సాధించారన్నారు. 2024ఎన్నికల్లో మరోసారి వైసిపి పార్టీ విజయఢంక మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ ఫలాలు ప్రవేశపెట్టి పార్టీలు, వర్గాలకు అతీతంగా సంక్షేమం ఫలాలు అందించడంతో పాటు తాను ఎమ్మెల్యేగా ఆలూరు నియోజకవర్గంలో ఎన్నికైనప్పటి నుండి గ్రామాల్లో ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలు, రాజకీయాలు ప్రోత్సహించలేదని ప్రజలు ప్రశాంతంగా జీవించేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి, పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్, జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబ, తహశీల్దార్ సుదర్శనం, ఎంపిడిఓ గౌరీదేవి, వ్యవసాయాధికారి సురేష్‌బాబు, గ్రామ సర్పంచ్ సోమశేఖర్‌రెడ్డి, తెర్నేకల్ సర్పంచ్‌అరుణ్‌కుమార్, వైసిపి నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, నారాయణరెడ్డి, కరివేముల వీరేష్, రామచంద్ర, కృష్ణ, చంద్రన్న, ప్రతాప్, నాగ రాజు, ఆనంద్, లక్ష్మన్న, నరసింహస్వామి, నాయ ుడు, లింగన్న, రంగన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో.. నూతన అపరేషన్ థియోటర్లు

- ప్రారంభించిన.. ఎమ్మెల్యే, ఎంపీ

**నంద్యాల క్రైం జనవరి 5, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా సర్వజన ప్రభుత్వాసుపత్రిలో రూ.5 కోట్లతో నూతన అపరేషన్ థియోటర్లను నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆసుపత్రి అధికారులు, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డిలు కలిసి నూతన అపరేషన్ థియో టర్లను గురువారం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చొరవతో ప్రభుత్వాసుపత్రి రూపరేఖలు మార్చడం జరిగిందని ప్రజలకు మెరుగైన వైద్యం అందిం చాలన్న లక్ష్యంతో అపరేషన్ థియోటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొనాక్నరు. ఈసందర ్భంగా ఎమ్మెలే ్య మాట్లాడుతూ జిల్లా సర్వజన ప్రభుత్వాసుపత్రి నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ వైద్యవిధా నాన్ని పూర్తిగా మార్చివేస్తు ప్రజలకు మరింత సౌకర్యవం తంగా అడుగులు వేస్తుందని తెలిపారు. అపరేషన్ థియోటర్లకు మరికొన్ని మిషన్లు రావాల్సి ఉందని త్వరలో వస్తాయని చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పిపి మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టరు సునీత అమృతరాజు, ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, వైసీపీ నాయకులు అదిరెడ్డి, కౌన్సిలర్లు మాబాష, చంద్రమోహన్, అమృతరాజు, ఆసుపత్రి డాక్టర్లు సిబ ్బంది పాల్గొన్నారు.



## ఇంటి పట్టా ఇచ్చారు.. స్థలం చూపలేదు..!

- స్థలం చూపమని అధికారుల చుట్టూ ప్రదక్షణలు
- స్పందనలో ధరఖాస్తు చేసిన ఫలితం శూన్యం



**కోడుమూరు, జనవరి 5 ప్రభాతవార్త :** గూడూరు మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన అమినాబికి గత 4.9.2021న రెవెన్యూ అధికారులు 438/1ఎ సర్వే కింద ఇంటి పట్టా ఇచ్చారు కాని స్థలం చూపకపోవడం గమనార్హం. ఈ విషయంపై అనేక సార్లు గూడూరులో జరిగే స్పందన కార్యక్రమంలో ఇంటి స్థలంపై పలుమారులు ధరఖాస్తు చేసుకుంటున్న ఫలితం లేదు. తన సమస్యను గూడూరులోని అధికారులు పట్టించుకోలేదు .., ఇదే సమస్యను కోడుమూరులోని అధికారులైన పట్టించుకుంటారని ఇక్కడకు వచ్చారు. ఈ మేరకు ఇంటి స్థలం గురించి వివరించేందుకు గురువారం అమినాబి కోడుమూరు మండల పరిషత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చింది. ఈ విషయంను గమనించిన అక్కడ ఉన్న కొంత మంది విలేఖరులు ఆమె దగ్గరకు వెళ్లి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. తన సమస్యను మిడియా బృందం అయినా పట్టించుకోవాలని, తనకు ఇవ్వాల్సిన స్థలం అధికారుల నుంచి ఇప్పించాలని ప్రాదేయ పడింది. తన పేదరికాన్ని గుర్తించి అధికారులు ఇంటి పట్టా ఇచ్చారని సంతోషపడిన ఆ పేద కుటుంబానికి రెండేళ్ల కాలం పైబడుతున్న స్థలం చూపక పోవడంతో ఆ స్థలం కోసం అమినాబి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు ఇప్పటి వరకు చేస్తునే ఉన్నానన్నారు. ఈ స్థలం కోసం గ్రామంలోని రాజకీయ నాయకులను, పెద్దల దగ్గర తన గోడును వినిపించినా ఆలకించే వారే కరువయ్యారు. ఇంటి పట్టా ఇచ్చి స్థలం ఎందుకు చూపడం లేదని, పట్టా ఇచ్చిన రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు పోయిన ఎలాంటి ఫలితం లేదు. దీంతో ఇదే విషయాన్ని కోడుమూరు, గూడూరు పోలీసులను సంప్రదించిన అక్కడ ఈ విషయంపై అక్కడి పోలీసులు ఇంటి స్థలాలకు సంబందించిన సమస్యలు తమ పరిధిలోకి రావని సమాధానాలు ఇచ్చారని అమినాబి ఆవేదన వ్యక్తం చేశారు.

**స్పందనలో ధరఖాస్తు :** గత రెండేళ్ల నుంచి ఇంటి పట్టా కోసం అనేక ఇబ్బందులు పడుతున్న అమినాబి 12.12.2022. కర్నూలులో జరిగే స్పందనలో ధరఖాస్తు చేసుకుంది. ఇక్కడ కూడా తనకు న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమాలకు వచ్చే ధరఖాస్తులు వెంటనే పరిష్కారం కాక పోతే ఇక తమ గోడును ఎవరికి వినిపించాలని కన్నీటి పర్యంతమైంది. గ్రామంలో ఎలాంటి నిలువ నీడ లేని తమలాంటి పేదలకు ప్రభుత్వం గుర్తించి పట్టాలు ఇస్తే వాటికి అధికారులు స్థలం చూపక పోవడం ఏమిటన్నారు. ఏది ఎమైన ఇలాంటి సమస్యలపై అధికారులు అవలంభిస్తున్న నిర్లక్షవైఖరి మూలంగా లబ్దిదారులు పలు ఇక్కట్లుకు గురికావాల్సిన పరిస్థితులు తెలెత్తడం విచారకరం.

## చెన్నైలో కొలిమిగుండ్ల బిటెక్ విద్యార్థి మృతి ..



**కనకాద్రిపల్లె(కొలిమిగుండ్ల), జనవరి 5, ప్రభాతవార్త** తమిళనాడు రాజధాని చెన్నైలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన విద్యార్థి పుచ్చా శివసింహారెడ్డి(20) మృతి చెందిన విషాదకర సంఘటన గురువారం చోటు చేసుకుంది. దీంతో కనకాద్రిపల్లె గ్రామంలో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన పుచ్చా చంద్రశేఖరరెడ్డి కుమారుడు శివసింహారెడ్డి చెన్నైలోని ఓ కళాశాలలో బిటెక్ విద్య అభ్యసిస్తున్నాడు. అయితే పని నిమిత్తం బయటికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో కన్న కొడుకు ఇంజనీరుగా తిరిగి వస్తాడనుకుంటే మృత్యువాత పడటం తల్లిదండ్రులకు తీవ్ర శోకాన్ని మిగిల్చింది. మృతదేహాన్ని కనకాద్రిపల్లెకు తీసుకవచ్చి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## మీ పార్టీలో ప్రస్తుతం.. మీ క్యాడర్లు ఏంటి..?



- మీరేమైనా ఇంచార్జ్‌లా..?
- ఓ తొట్టిగ్యాంగ్ వేసుకుని తిరిగితే.. నాయకులైపోతారా..?
- మండిపడిన వైసిపి నాయకులు

**ఆదోని, జనవరి 5, ప్రభాతవార్త :** మీ పార్టీలో మీ పరిస్థితి ఏంటి..?మీరేమైనా ఇంచార్జ్‌లా..?మాజీలంతా తొట్టిగ్యాంగ్‌లా ఓ చోట చేరి నలుగురిని వెంటేసుకుని తిరిగితే నాయకు లైపోతారా..అంటూ తెదేపా నాయకులపై వైసిపి నాయకులు మండిపడ్డారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైకాపా పట్టణ అధ్యక్షులు దేవా, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ నియాజ్ అహ్మద్, మార్కెట్‌యార్డు చైర్మన్ భాషలు మాట్లాడుతూ బుధవారం గుడిసె కృష్ణమ్మ, భాస్కర్ రెడ్డి, దేవేం ద్రప్ప, గుజిరి రవూఫ్‌లు ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి గురించి మాట్లాడుతూ ఆదోని అభివృద్ధి చెందలేదు.. నారాయణపురంలో రోడ్లు సరిగా లేవు, డ్రైనేజీలు లేవు అని చెప్పడం జరిగిందన్నారు. అసలు మీరు ఇంతకీ ఏ పార్టీకి సంబంధించిన వాళ్లు 2014 -2019 వరకు తెదేపా ప్రభుత్వం ఉంది మరి నారాయణపురంలో ఎందుకు అభివృద్ధి జరగలేదు రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కరోనా కష్టాల్లో కూడా ప్రజలకు పథకాలు అందించిన ఘనత మా ప్రభుత్వానిదేన న్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ సంక్షేమ సారధి.. వారధిగా.. నేడు మా ప్రభుత్వం ఉందన్నారు. ఆదోని అభివృద్ధి అంటారా..మైనార్టీ కాలనీ, భీమ్‌రెడ్డి కాలనీ, భాస్కర్‌రెడ్డి కాలనీ, అమరావతి నగర్ కాలనీ పట్టణంలో 10వేలకు పైగా ప్లాట్లు ఇచ్చి ప్రభుత్వమే ఇళ్లు కట్టిచ్చే నిర్మాణం జరుగు తుందన్నారు. పత్తికొండ రోడ్డు నుంచి ఎమ్మిగనూరు రోడ్డు వరకు బైపాస్ రోడ్డు, కల్లుబావి నుంచి సిరుగుప్ప క్రాస్ వరకు బైపాస్ రోడ్డు మెడికల్ కాలేజ్, మైనార్టీలకు ఐటిఐ కాలేజ్ కొత్తగా బైపాస్ రోడ్డు ఇలా అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఇది ప్రజలకు తెలుసున న్నారు. గతంలో మీ హయాంలో మీ ప్రభుత్వం లో ఏమి ఆదోనికి తెచ్చారో ఒకసారి చెప్పండి తోక, తొండం లేని ఆరుగురు నాయకులమంటూ, నలుగురు కార్యకర్తలను వేసుకుని తిరిగి మా ప్రభుత్వంపై, మా నాయకుడు సాయిప్రసాద్‌రెడ్డి మాటలు హద్దులో పెట్టుకొని మాట్లాడితే బాగుం టుంది, సాయిప్రసాద్ రెడ్డి కుటుంబం అంటే పుట్టుకతోనే భూస్వాములు, ధనవంతులు ప్రజలం దరికీ తెలుసు కొత్తగా మీరు వచ్చి కారుకూతలు మాట్లాడితే పరిణామాలు వేరే ఉంటాయి.. గుర్తుంచుకోండని మండిపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ సదనం.. నియామక మదనం..!

సిబ్బంది కేటాయింపుపై దేవస్థానం అంతర్లీనం
అంతుబట్టని...అంతర్గతం
తెరచాటు బేరసారాలు...ఆ మల్లన్నకు ఎరుక..!



శివ... శివా ఓ శ్రీశైల మల్లన్న నీ చెంత గణేష్ సదనం.. నియామక మదనం ఏమిటి స్వామి, సిబ్బంది కేటాయింపుపై దేవస్థానం అంతర్లీనం, అంతుబట్టని... అంతర్గతం, తెరచాటు బెరసారాలు ... ఆ మల్లన్నకు ఏరుకేనా...? అన్న మేదో మదనం క్షేత్రవాసులను ఇప్పడు కలువరపెడుతుంది. కొందరు ఆ శ్రీశైల మల్లన్నకు సేవా చెస్తున్నామంటునే స్వామి కాడి సోమ్ముకు అక్రమ మార్గలను కొందరు ఎంచుకుంటున్నారనే ప్రశ్నలు కూడా క్షేత్రవాసుల్లో వేల్లువేత్తుతున్నాయి. గణేష్ సదనం సిబ్బంది నియామకాల్లో చక్రం తిప్పేందుకు ఎవరు ఎటువైపు పావులు కదుపుతున్నారో...? అంతుబట్టని అంతర్గతంగా మారింది. నియామకాలను ఎజేన్సిల మాటున వాటాల పర్వంలో ఎవరేవరికి ఎంతేంత కోటా దక్కుతుందనే లోగుట్టు అంతర్మధనం సాగుతుందని క్షేత్రంలో గుసగుసలు వినబడుచున్నాయి. కొందరు తమకు అదికారం ఉంది,పలుకుబడి ఉంది, తామేమి తక్కువ కాదు,తాము చెప్పింది కూడా సాగాలని మల్లన్న స్వామి కాడే పెత్తనం చేయాలని ప్రదర్శించడం జరుగుతుందని క్షేత్రవాసుల్లో చర్చానీయాంశంగా మారింది.

**శ్రీశైలంప్రాజెక్టు, ప్రభాతవార్త :**

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆ శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యాలో తరలి వస్తుంటారు. ఈక్రమంలోనే దేవస్థానం భక్తుల సౌకర్యాలపై దృష్టి సారిస్తు అబి వృద్ది పనుల వైపు మొగ్గు చూపుతుంది. శ్రీగిరిక్షేత్రంలో ప్రదానంగా మహాశివరాత్రి, ఉగాది, కార్తిక మాసం, దసర నవరాత్రులు తదితర పర్వదిన వేడుకలను నిర్వహిం చడం అనావాయితీగా సాగుతుంది. అదే విదంగా సెలవు దినాలల్లో కూడా భక్తుల సంఖ్యా రద్దిగానే ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులు మల్లన్న చెంతనే బస చేయాలనే అలోచనతోనే వస్తువుంటారు. కాగా పర్వదినాల్లో శ్రీగిరికి లక్షాలాదిగా భక్తులు తరలివస్తున్న నేఫద్యాంలో వారికి వసతి సౌకర్యం మాత్రం కొంత కొరతగానే ఉంటుంది. దేవస్థానం పరిదిలో గంగ, గౌరి, మల్లికార్జున సందనం, భ్రమరాంబ సదనం, విఐపి కాటేజిలు, దారి ్మటరిలు, పాతళేశ్వర సందనం, అంబాసదనం, కుమార సదనం, చండీశ్వరి సదనం, తదితర విడిది గృహల్లో రమారమి 300 నుండి 350 గదులు భక్తులకు వసతి కేంద్రాలుగా ఉన్నాయి. వీటిలోనే దాతలకు, ప్రోటాకాల్‌కు కూడా ఇందులోనే కేటాయింపులు జరగాల్సి ఉంది. అదే విధంగా భక్తులకు వసతి కేటాయింపుల్లో సత్రాల నుండి కూడా కొన్ని గదులను దేవస్థానం కేటాయించడం జరుగుతుంది.

2లో



## భక్తులకు అభయం... శ్రీ అంబా భవాని కటాక్షం..!

- నాటి అళ్లేబండె.. నేటి అర్లబండ..
- నేడు వెండికొండపై ఘనంగా అంబా భవాని రథోత్సవం



**కోసిగి, జనవరి 5, ప్రభాతవార్త :** శరణం వేడిన భక్తులకు అభయం నొసిగి ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అమ్మగా పేరొందిన శ్రీ అంబా భవాని రథోత్సవం ఈ నెల 5వ తేదిన కోసిగి మండలం అర్లబండ గ్రామంలోని రజిత కొండలో ఘనంగా జరుగ నుంది. భక్తులకు ఇలవేల్పు గా, నమ్మిన వారికి ఆరాధ్య దైవంగా వెలుగొం దుతూ వెండి కొండ(గిరి)పై కొలువైన అమ్మ భవాని ఉత్సవాలు గ్రామస్తులే కాక, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల తుంగభద్ర నదీతీర ప్రాంతవా సులు, మహారాష్ట్ర రాష్ట్రాల ప్రజలు పాల్గొని అత్యంత భక్తి శ్రద్దలతో వేడుకలు జరుపుకొంటూ తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు. అమ్మవారికి అత్యంత ప్రియ భక్తుడైన మఠ్రిస్వామి తాత నేతృత్వంలో ఈ ఉత్సవాలను ప్రజలు జరుపుకుంటారు. ఇక దేవి అంబా భవాని ఉత్సవాలు గురించి గ్రామ పెద్దలు తెలిపిన వివరాలు పరిశీలిస్తే ..

పూర్వం కోసిగి మండల పరిదిలో గల వందగల్లు గ్రామ కొండల్లో తపస్సు చేసుకుంటున్న కృష్ణావదూత అనే భక్తుడికి మెచ్చి అంబా భవాని కలలో కనిపించి అల్లంతా దూరంలో కనిపించే వెండికొండపై తనను ప్రతిష్టించి పూజలు చేయాలని చెప్పింది. దీంతో కృష్ణావదూత దేవి సూచించిన కొండకు చేరుకొని అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించాడు. ఆనాటి నుండి దానిని అల్లాబండ అని, అళ్లేబండ అని పిలుస్తూ కాలక్రమేణ అర్లబండగా మారినట్లు పెద్దలు తెలుపుతున్నారు. కొండపై అమ్మవారి కోసం దిగువ ప్రాంతంలో భక్తులు నివాసాలు ఏర్పరచుకోవడంతో అక్కడ గ్రామం ఏర్పడిందని, ఈ గ్రామాన్ని అంబా భవాని నిత్యం కాపాడుతూ భక్తులను రక్షిస్తుందని అక్కడి వారి ప్రగాడ విశ్వాసం. ప్రతి సంవత్సరం పుష్యమాసం పౌర్ణమి పునర్వాస రోజున ఈ అమ్మవారికి రథోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. గ్రామం దిగువ భాగం నుండి కొండపైకి ప్రభుత్వం రోడ్డు సౌకర్యం కల్పించడంతో పిల్లలు, వృద్దులు వాహనాల్లో అమ్మవారి సన్నిదానంలోకి వెళ్లే అవకాశం కలిగింది. గతంలో ఈ గుడి చేరుకోవాలంటే దాదాపు 500మెట్లు ఎక్కి ఆయాస పడేవారు. అయితే ప్రస్తుతం రెండు వైపుల రోడ్డు వేయడంతో భక్తులు సునాయసంగా కొండపైకి వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భక్తులు అత్యధికంగా పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కావాలని ఆలయ పెద్దలు కోరారు. ఈ రథోత్సవం ప్రారంభంతోనే కొత్త ఏడాదిలో అన్ని చోట్ల రథోత్సవాలు ప్రారంభమవుతాయని పెద్దలు తెలుపుతున్నారు.. ఇందులో భాగంగా అర్లబండ రథోత్సవం జరిగిన రెండవ రోజునే ఎమ్మిగనూరులోని నీలకంఠేశ్వర రథోత్సవం జరగడం విశేషం.. ఈ సందర్భంగా మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, మాన్వి, రాయచూరు ఎంఎల్‌ఏలు వివిధ రాజకీయ నాయకులు పూజలలో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇంతటి మహత్తు కలిగిన అంబా భవాని వెలసిన గ్రామం పేరు మీదనే అర్లబండ ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘంను స్థాపించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కోసిగి సిఐ ఎరిసావలి, ఎస్‌ఐ రాజారెడ్డిలు తెలిపారు. కాగా ఈ ఉత్సవాలకు ఆర్‌టిసి ఆదోని డిపోనుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్‌టిసి అధికారులు తెలిపారు.

# గణేష్ సదనం..నియామక మదనం..!

(తరువాయి)
శ్రీగిరిక్షేత్రంకు తరలివచ్చే భక్తుల రద్ది నానాటికి రెట్టింపు అవుతుండడంతో వసతి లేమి అనేది కొట్టోచ్చినట్లు ఉంటుంది.ఈ నేపధ్యాంలోనే భక్తుల వసతి సౌకర్యంను పెంచే క్రమంలో దాతల సహకారంతో మరో 200 గదులు నిర్మాణానికి దేవస్థానం శ్రీకారం చుట్టింది.ఈ విడిది కే ంద్రానికి గణేష్ సదనం అని నామకరణం చేసింది.ఏండ్ల తరబడి సాగిన నిర్మాణం పనులు ఎట్టకేలకు భక్తులకు వీలైనంత త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. ఈ నేపధ్యాంలోనే అందులో విధులు నిర్వర్తించేందుకు గణేష్ సదనం నియామక మదనం గావిస్తుంది.సిబ్బంది కేటాయింపులపై దేవస్థానం అంతర్లీనం అంతుబట్టని అంతర్గతం నడుపుతుందని క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.ఇక్కడే తెర చాటు బెరసారాలు లోగుట్టుగా సాగుతున్నాయని క్షేత్రంలో పుకార్లు శికార్లు సాగుతున్నాయి.గణేష్ సదనం సిబ్బంది కేటాయింపుల్లో రాజాకీయ నాయకుల కోటా,ధర్మకర్తలి మండలి కోటా,అదికారుల కోటా,సిబ్బంది కోటా,ఇలా వాటాల వారిగా నియామకాలను కేటాయించేందుకు సన్నద్ధం అవుతున్నారని పుకార్లు గుప్పుమంటున్నాయి.ఈ నియామకాల కేటాయింపుల్లో పెద్ద ఎత్తున నిరుధ్యోగుల నుండి కోటాలు, వాటాలు పంచుకోనే వారు దళారుల ద్వారా లక్షల్లోనే చాపక్రింద నిరులా వస్సూలు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కోటా దారులు,వాటాల దారుల సంగతి ఆ శ్రీశైలం మల్లన్ననే నిగ్గుతెల్చాల్సి ఉంది.

ఈ సిబ్బంది కేటాయింపులు జరిపేవారు స్థానిక నిరుధ్యోగులకు అవకాశం ఇస్తున్నారా..? లేక వారివారి బంధువులకు, చెయ్యి తడిపిన వారికేనా...? లేక పలుకుబడిని ఉపయేగించినా వారికేనా...? ఏ విధంగా నియామాకాలు జరుపుతున్నారు అనేది అంతు చిక్కని వైనంలా మారింది.ఇప్పటికే శ్రీగిరి క్షేత్రంలో పలు ఏజెన్సిల క్రింద నియామాల్లో స్థానిక నిరుధ్యోగులకు నామమాత్రంగా అవకాశం కల్పించి ఎక్కువ మందికి బయటి వ్యక్తులకు అవకాశం కల్పించడంతో స్థానికులు ఉపాది అవకాశాలు లేక పోవడంతో నానా ఇబ్బందులకు గురిఅవ్వడం కూడా చర్చానీయాంశంగా మారింది.ఈ గణేష్ సదనం నియామక ప్రక్రియ ద్వారా కొందరు దళారులు జేబులు నింపుకునే ప్రయత్నంలో బిజిగా ఉన్నారని పుకార్లు ఊపందుకుంటున్నాయి.శ్రీశైలదేవస్థానం గణేష్ సదనంలో విధులను నిర్వర్తించేందుకు సిబ్బంది నియామకాల్లో స్థానిక నిరుధ్యోగులకు అవకాశం కల్పిస్తుందా..? రాజాకీయ నాయకులు కనుసన్నల్లో కేటాయింపులు జరుపుతుందా...? ధర్మకర్తల మండలి అమొదంతో నియామకాలు కేటాయిస్తుందా...? పలుకుబడిని ఉపయెగించిన బయటి వ్యక్తులకు అవకాశం కల్పిస్తుందా...? ఇందులో తెరచాటు బెరసారాలు నడిపిన వారికే కేటాయింస్తుందా...? నియామకాల్లో దేవస్థానం ఎటువంటి పద్ధతులను,పారదర్శకతను పాటిస్తుందో ఆ శ్రీశైల మల్లన్నే నిగ్గుతేల్చాల్సి ఉంది.

## అంగన్వాడి కార్యకర్త, ఆయాల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

- సిడిపిఓ లలిత

**ఆలూరు, జనవరి 5,ప్రభాతవార్త :** ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆలూరు పరిధిలోని ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హాలహర్వి, హొళగుంద మండలాల్లో అర్హులైన మహిళలు అంగన్వాడి కార్యకర్త,ఆయాల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ లలిత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఆలూరు మండలంలో అంగన్వాడి కార్యకర్తల పోస్టులు 0,ఆయాలు 2,ఆలూరు-3 ఈడబ్ల్యుఎస్(82),అరికెర-3 ఎస్టి-ఎ(83),ఆస్పరి మండలంలోని చిరుమాన్దొడ్డి ఓసి(17)లో అంగన్వాడి కార్యకర్త 1,ఆయా ముత్తుకూరు-2 ఈడబ్ల్యుఎస్(73),చిప్పగిరి మండలంలో అంగన్వాడి కార్యకర్త 1,ఆయా 1, అంగన్ కార్యకర్త గుమ్మనూరు గ్రామంలో బిసిడి(18) 1,ఏరూరు-1 ఒహెచ్(86),హాలహర్వి మండలంలో అంగన్వాడి కార్యకర్తలు 0,ఆయాలు 2,శ్రీదర హాల్ 1ఓసి(84),అర్ధగేరి 1బిసి.బి(85) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అంగన్వాడి కార్యకర్త మరియు మినీ అంగన్వాడి కార్యకర్త పోస్టుకు కావాల్సిన అర్హతలు అభ్యర్థి తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని,అభ్యర్థినీలు 1-7-2022నాటికి 21సం॥ల వయసు నిండి 35సం॥ల లోపు వారై ఉండాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా వివాహితురాలై,స్థానిక నివాసితురాలై ఉండాలన్నారు. ఎస్సి,ఎస్టి,జనసమూహ ప్రాంతాల్లో అభ్యర్థినీలు 21సం॥ల వయసు నిండిన వారులేనిచో 18సం॥లు ఉన్న వారిని పరిగణలోకి తీసుకోబడునని తెలిపారు. ఆయా పోస్టుకు అభ్యర్థిని తప్పనిసరిగా 7వ తరగతి ఉత్తీర్ణత అయ్యుండాలని లేనియడల తదుపరి ఎక్కువ విద్యార్హత ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతునన్నారు. అభ్యర్థినీలు 1-7-2022నాటికి 21సం॥లు వయసు నిండి 35సం॥ల లోపు ఉండాలన్నారు. అభ్యర్థినీలు తప్పనిసరిగా వివాహితులు,స్థానిక నివాసితురాలై ఉండాలన్నారు. ఎస్సి,ఎస్టి అభ్యర్థినీలు 21సం॥ల వయసు నిండిన వారులేనిచో దిగువ వయసు 18సం॥లు ఉన్న వారిని పరిగణలోకి తీసుకోబడునని తెలిపారు. పుట్టినతేదీ,వయసు,కుల,ఆదాయ,విద్యా అర్హత,నివాస స్థలదృవీకరణ,వితంతువు అయినచో భర్త మరణ దృవీకరణ,వికాలాంగులయినచో పిహెచ్సి సర్టిఫికేట్,ఆధార్,రేషన్,ఫోటోలు దరఖాస్తు చేసి సంబంధిత సిడిపిఓ కార్యాలయంలో ఈ నెల 10వ తేదీలోపు అందచేయాలని సిడిపిఓ లలిత తెలిపారు.

## కోడుమూరులో జరిగే మహాసభలను జయప్రదం చేయాలి

**ఆస్పరి, జనవరి 5,ప్రభాతవార్త :** కోడుమూరులో ఈ నెల7,8వ తేదీల్లో జరిగే ఏపి వ్యవసాయ కార్మిక సంఘం 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఆస్పరిలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో కోడుమూరులో ఈ నెల 7,8వ తేదీల్లో జడ్పిహెచ్ఎస్ పాఠశాల నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి పాత బస్టాండ్ ఆవరణలో బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెండ్రోజులు జరిగే సభలకు అఖిల బారత వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస) ప్రధాన కార్యదర్శి వెంకట్,ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్రెడ్డి,వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ,జిల్లా ఉపాధ్యక్షుడు వీరశేఖర్,గఫూర్లు పాల్గొన్నారు. కావున మండలంలోని ఉపాధి కూలీలు,కార్మిక సంఘం నాయకులు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## గ్రామాభివృద్ధికి తన సొంతనిధులతో కృషి చేస్తున్న దర్గా నిర్వాహకులు మల్లికార్జున

**హొళగుంద, జనవరి 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో దర్గా నిర్వాహకులు,ప్రజా సేవకుడు మల్లికార్జున తన సొంతనిధులతో దర్గా ఆవరణలో రూ.5లక్షల సొంత నిధులతో సిసిరోడ్డు మరియు 50సెంట్ల భూమి జిల్లా పరిషత్ కన్నడ హైస్కూల్కు,అంగన్వాడి స్కూల్కు 5సెంట్ల భూమి,పశువైద్యశాలకు 5సెంట్ల భూమి,చర్చి,గుడిలకు 5సెంట్ల భూమి,గ్రామంలోని పేద ప్రజల కోసం 30సెంట్ల భూమిని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు మల్లికార్జున మాట్లాడుతూ ఎల్లార్తి గ్రామస్తుల కోసం తనవంతుగా కృషి చేసి అందరితో కలిసికట్టుగా ఉంటానన్నారు. గ్రామంలో ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే తనను సంప్రదిస్తే తనవంతుగా సహాయం చేస్తామన్నారు. అలాగే గ్రామంలో కూడా దర్గా ఆవరణలో పారిశుద్ద పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## డిఎన్టి హాస్టల్ను పున:ప్రారంభించాలి

**దేవనకొండ, జనవరి 5,ప్రభాతవార్త :** డిఎన్టి హాస్టల్ను పున:ప్రారంభించాలని,మోడల్ స్కూల్ ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవాలని వామపక్ష పార్టీల నాయకులు విద్యాధికారి(డిఈఓ)ను కోరారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు తనిఖీ నిమిత్తం వచ్చిన డిఈఓ రామలింగారెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు అశోక్,యూసుఫ్,భాస్కర్,రామాంజిలు మాట్లాడుతూ జిల్లాలో అతిపెద్ద మండలం దేవనకొండ అని విద్యకు మాత్రం సుదూరంగానే ఉందన్నారు. మోడల్ స్కూల్ను ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని,డిఎన్టి హాస్టల్ లేదని డిఈఓ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన డిఈఓ డిఎన్టి హాస్టల్కు సొంతభవనం,మోడల్స్కూల్ ఏర్పాటు గురించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## చీకటి జీఓ 1ను వెంటనే రద్దు చేయాలి

**నందికొట్కూరు, జనవరి 4,ప్రభాతవార్త:** రాష్ట్రంలో తన సొంత జాగిరులా నిరంకుశపాలనను కొనసాగిస్తూ వై.యయస్.జగన్మోహన్రెడ్డి తెచ్చిన చీకటి జీవో 1ను వెంటనే రద్దు చేయాలని టి.డి.పి. అధికార ప్రతినిధి డా.కాకరవాడ చిన్న వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఏపిలో ఏమైనా ఎమర్జెన్సీ విధించారా, కుప్పంలో ఏకంగా అప్రకటిత యుద్దమే ప్రకటించారని, వైసిపి పోలీసులు బ్రిటిష్ చట్టాన్ని బూజు దులుపి అర్ధరాత్రి చీకటి జీవో 1 ఏని తెచ్చారని, తెల్లారేసరికి ఒక ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్మోహన్రెడ్డి రాజమండ్రిలో ఉల్లంఘించారని, ఆ చట్టం మీకు వర్తించదా, అదేమన్న మీకు చుట్టమా అని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షనేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించేందుకు ఆంక్షలు పెట్టడం దారుణమని మీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, మీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు, ఆరాచకాలు సృష్టించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడరని, నారాచంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్మోహన్రెడ్డి ప్రభుత్వానికి వణుకు మొదలైందన్నారు. 35 ఏళ్ళుగా టి.డి.పి.కి కుప్పం కంచుకోటలా వుందని, కుప్పంలో చంద్రబాబు పర్యటనను ఎవరు అడ్డుకోలేరని, జగన్ ప్రజా వ్యతిరేక పాలనను చూచి విసుగుచెందారని రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ నెల 27వ తేదీ నుండి టి.డి.పి.జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర జరిగి తీరుతుందని, యువగళం అడ్డుకునేందుకు ఇలాంటి చీకటి జీఓలు ఎన్ని వచ్చిన యాత్ర సాగుతుందని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వం విడుదల జీఓ పత్రాలను ధగ్ధం చేశారు.టి.డి.పి.పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ బాస్కర్రెడ్డి, ఐటిడిపి ముర్తుజావలి, బీసి సెల్ నాయకులు వేణుగోపాల్, ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, కళాకర్, నిమ్మకాయరాజు, లీగల్ సెల్ నాయకులు జాకీర్హుశ్శైన్, రాజు, సత్తారుమియ్య పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**హొళగుంద, జనవరి 5,ప్రభాతవార్త** ఏఐఎస్ఎఫ్ 2023నూతన క్యాలెండర్ను గురువారం ఎస్ అబ్దుల్ జహీర్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవిడ్ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అబ్దుల్ జహీర్,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవిడ్లు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అలాగే ఎటువంటి చెడు అలవాట్లు వెళ్లకుండా వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యారంగంలో మీకు ఏ సమస్య వచ్చినా కూడా మీకు ఎప్పుడు అండగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అండగా ఉండి సమస్యలు పరిష్కరించడంలో ముందుండి పోరాడుతుందన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ 1936ఆగస్టు 12న ఆవిర్భవించిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి తూట్లు పొడుస్తూ కొత్తకొత్త జీఓలు తీసుకొచ్చి విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తుందనా న్నరు. తక్షణమే జీఓ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోవు రోజుల్లో విద్యార్థులే ప్రభుత్వాలకు తగిన బుద్ది చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి అర్జున్,పెద్దహ్యాట వీరేష్,వెంకటేష్,ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శులు భీమేష్,రాజు,ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు హనుమంతు,రాజేష్,సాయికుమార్,కళాశాల కంప్యూటర్ ఆపరేటర్ పుల్లయ్య,ఏఐఎస్ఎఫ్ నాయకులు సింహాద్రి,మంజు,మల్లికార్జున విద్యార్థులు పాల్గొన్నారు.

## 'బాధిత కుటుంబాలకు అండగా వైఎస్సార్ భీమా ..అంబటి'

**కొలిమిగుండ్ల, జనవరి 5, ప్రభాతవార్త :** అనుకోకుండా కుటుంబ సభ్యులను కోల్పోయి కష్టాల్లో వున్న బాధిత కుటుంబాలకు వైఎస్సార్ భీమా ఎంతగానో అండగా నిలుస్తోందని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి పెర్కొన్నారు. గురువారం మండలంలోని చింతలాయపల్లె గ్రామానికి చెందిన సిరిగిరి సుధాకర్, ఎస్.చెన్నంపల్లె గ్రామానికి చెందిన బాలరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారు కుటుంబాలకు మంజూరైన వైఎస్సార్ భీమా సొమ్మును అంబటి గుర్విరెడ్డి అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.90వేలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**పత్తికొండ, జనవరి 5,ప్రభాతవార్త :** పత్తికొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడి టీచర్లు,ఆయా పోస్టులకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జి సావిత్రిదేవి తెలిపారు. గురువారం ఐసిడిఎస్ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పత్తికొండ పరిధిలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టులో అంగన్వాడి,మినీ అంగన్వాడి పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మెయిన్ అంగన్వాడి-2,మినీ అంగన్వాడి-1,ఆయాలు-15 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. తుగ్గలి సెక్టారులో బొందిమడుగుల-1 ఎస్సి,దేవనకొండ సెక్టార్లో తువ్వదొడ్డి-1 ఈడబ్ల్యుఎస్,మిని అంగన్వాడి దేవనకొండ సెక్టార్లో కప్పట్రాళ్ల ఓసి,ఆయాలకు తుగ్గలి సెక్టార్ తుగ్గలి-1 ఓసి,జొన్నగిరి సెక్టార్లో జొన్నగిరి తాండ-1ఓసి,జొన్నగిరి సెక్టార్లో జొన్నగిరి-2లో ఎస్సి,మద్దికెర సెక్టార్లో బొమ్మనపల్లి బిసి.డి,పెద్దహుల్తి సెక్టార్లో పందికోన బిసి.బి, దేవనకొండ మండలం పి కోటకొండ సెక్టార్లో మాచాపురం ఓసి,దేవనకొండ సెక్టార్లో దేవనకొండ-2లో బిసి.డి,దేవనకొండ సెక్టార్లో వెలమకూరు ఓహెచ్,దేవనకొండ సెక్టార్లో తువ్వదొడ్డి ఓసి,దేవనకొండ సెక్టార్లో కె వెంకటాపురం బిసి.ఈ,పి కోటకొండ సెక్టార్లో పి కోటకొండ ఎస్సి,గోనెగండ్ల మండలంలో హెచ్ కైరవాడి సెక్టార్లో వేముగోడు బిసి.బి,గోనెగండ్ల సెక్టార్లో గోనెగండ్ల 7వ సెంటర్లో ఎస్సి, గోనెగండ్ల సెక్టార్లో బైలుప్పుల ఓసి,కైరవాడి సెక్టార్లో కైరవాడి ఓసిలకు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అంగన్వాడీ టీచర్,ఆయాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థినులు తప్పనిసరిగా 10,7వ తరగతిలు పాసై ఉండాలన్నారు. ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఐసిడిఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## వైకాపాను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలి

**జూపాడుబంగ్లా, జనవరి 5,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో నంద్యాల పార్లమెంట్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి -ఇదేమి మనకు కర్మ కార్యక్రమం నిర్వహించారు, టి.డి.పి.నాయకులు మందడి వెంకటరమణారెడ్డి, చల్లా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి పెరిగి పోతున్న నిత్యావసర ధరలు, విద్యుత్చార్జీలు, బస్ చార్జీలు, వైకాపా నాయకులు ఆరాచకాలను వివరిస్తు 2024లో టి.డి.పి. అధికారంలోకి వచ్చేందుకు అందరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అబ్దుల్రవూఫ్, తెలుగు రమణ, వడ్డే నారాయణ, జి.నాగేష్, శ్రీను, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నియంతపాలన కొనసాగిస్తున్న సిఎం జగన్

**ఆలూరు, జనవరి 5,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో నియంతపాలన కొనసాగిస్తున్నారని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ అన్నారు. గురువారం ఆలూరులోని ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు తనసొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించేందుకు కూడా ఆంక్షలు విధించడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు చంద్రబాబుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక చీకటి జీఓలు తెచ్చి బహిరంగ సభలను నిలుపుదల చేయడం ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. కుప్పంలో చంద్రబాబును అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తుండగా అడ్డొచ్చిన తెదేపా నాయకులు,కార్యకర్తలపై లాఠీచార్జ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. రానున్నరోజుల్లో వైకాపా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే బుద్ధిచెబుతారని ఆయన పేర్కొన్నారు.

## పగిడ్యాలలో ఎరువుల దుకాణాలను పరిశీలించిన ఏడిఏ అంజనేయ

**పగిడ్యాల, జనవరి 5,ప్రభాతవార్త :** అత్మకూరు ఏడిఏ అంజనేయ, పగిడ్యాల ఏఓ జ్యోతికుమార్ ఎరువుల, పురుగుల మందుల దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. పగిడ్యాల మల్లికార్జున ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపు రిజిస్ట్రర్, దస్తావేజులను పరిశీలించారు. రూ. 4.25లక్షల అమౌంటు విలువగల స్టాక్ విక్రయాలను నిలుపుదల చేశారు. అదేవిధంగా వ్యవసాయ పరపతి సంఘం తనిఖీ చేశారు. రూ. 9.44లక్షల విలువగల స్టాక్ విక్రయాలను నిలుపుదల చేశారు. ఏడిఏ మాట్లాడుతూ అనుమతులులేని అనధికార నిలువలను విక్రయించిన ఎడల లైసెన్స్లు రద్దుచేస్తామనీ మండలంలోని ఎరువుల పురుగుమందుల డీలర్లను హెచ్చరించారు.

## భక్తులతో కిటకిటలాడిన ఖాదర్లింగస్వామి దర్గా

**కౌతాళం, జనవరి05, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో కొలువుదీరిన ఖాదర్లింగస్వామి దర్గాలో గురువారం కావడంతో భక్తులు దర్శించుకున్నారు. దర్గాలో ప్రత్యేక ఫాతేహా నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది. దర్గా నిర్వాహకులు భక్తులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి దర్శనం కల్పించారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి05,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి విజయవాడ వాస్తవ్యులు డి.శ్రీనివాస ఆరవింద వర్మ అనుదాత రూ.1,01,116/-లు విరాళముగా దేవస్థానం పర్యవేక్షకురాలు దేవికకు విరాళమును అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**తుగ్గలి, జనవరి 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డిఎంహెచ్ఓ భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆరోగ్య కేంద్రంలోని పలురికార్డులను ఆయన పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారి ప్రవీణ్కుమార్ను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్టు రమేష్,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్. భీమా ఆర్థిక సహాయం అందజేసిన యం.పి.డి.ఓ.

**వెలుగోడు, జనవరి 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన గెండెపోగు మల్లికార్జున అకస్మికంగా మృతి చెందాడు. అయితే అతనికి వై.యస్.ఆర్.భీమా ఉండడంతో తక్షణ సహాయం కింద గురువారం యం.పి.డి.ఓ.అమానుల్లా రూ.10 వేలు నగదును మృతుని భార్య పద్మావతికి అందజేశారు. సహజ మరణం కాబట్టి లక్ష రూపాయలు వస్తాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగరాజు, మాధవరం కార్యదర్శి ప్రశాంత్, వెల్ఫేర్ అసిస్టెంట్ జగదీష్, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## రైతులకు వరం..వైఎస్సార్ జలకళపథకం..!

- అరికెర సర్పంచ్ కుప్పగల్ నాగరాజు

**ఆలూరు రూరల్, జనవరి 5,ప్రభాతవార్త :** రైతన్నలకు వైఎస్సార్ జలకళ పథకం ఓ వరమని అరికెర గ్రామ సర్పంచ్ కుప్పగల్ నాగరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని అరికెర గ్రామంలో ఈ నెల 4వ తేదీన వైఎస్సార్ జలకళ పథకంలో లబ్దిపొందినటువంటి కుప్పగల్ గాదిలింగమ్మ పొలంలో బోరు వేయించారు. బోరు నుండి సంవృద్దిగా నీరు పడడంతో గురువారం సర్పంచ్ నాగరాజు బోరుకు ప్రత్యేక పూజలు చేసి మోటర్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రైతన్నల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా జలకళ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. కుల, మతాలు,పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందచేస్తుందన్నారు. అరుహ్లైన రైతులు వైఎస్సార్ జలకళ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి05,ప్రభాతవార్త :** లోక కల్యాణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్దరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయలవారు తపస్సు చేశారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## విద్యార్థులు బస్సు అడిగితే రౌడీయిజం చూపిస్తున్న డిపో అసిస్టెంట్ మేనేజర్

- అసిస్టెంట్ మేనేజర్ను విధుల నుంచి తొలగించాలి

**ఆదోనిలీగల్, జనవరి05, ప్రభాతవార్త ;** విద్యార్థులు బస్సు అడిగితే డిపో అసిస్టెంట్ మేనేజర్ రౌడీయిజం చూపిస్తున్నాడని, వెంటనే డిపో అసిస్టెంట్ మేనేజర్ను విధుల నుంచి తొలగించాలని డీఎస్ఎఫ నాయకులు, విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం డీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బల్లేకల్ యూత్ నాయకుడు నరసప్ప, రామదాసు మాట్లాడుతూ బల్లేకల్ విద్యార్థులు బస్సు సమయానికి నడపాలని అసిస్టెంట్ మేనేజర్ని అడిగితే తాను చెప్పినప్పుడే మీ ఊరికి బస్సు వస్తుందని, అప్పుడే మీరు బస్సుని ఎక్కాలి లేదంటే మీ ఊరికి బస్సు రాకుండా చేస్తా అని విద్యార్థులను బెదిరించి దురుసుగా మాట్లాడడం జరిగిందన్నారు. విద్యార్థులకు బస్సు అడిగితే రౌడీయిజం చేస్తారా అని డిపో అసిస్టెంట్ మేనేజర్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పబ్లిక్ సర్వెంట్ హోదాలో ఉండి విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే డిపో ఉన్నతాధికారులు విచారణ చేపట్టి సదరు డిపో అసిస్టెంట్ మేనేజర్పై చర్యలు తీసుకోవాలస్నన్నరు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఉదయ్, నాయకులు వంశీ, బల్లేకల్ విద్యార్థులు రవి, రాము, రఘునాథ్, రామంజి, రమేష్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మమే గెలిచింది ; వెల్లాల మధుసూదనశర్మ

**ఆదోనిటౌన్, జనవరి05, ప్రభాతవార్త ;** ఆంధ్రప్రదేశ్ దేవదాయ, ధర్మదాయశాఖ సలహాదారుగా జ్వాలాపురం శ్రీకాంత్ని ఎహకోర్టు ఇంతకముందు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను తొలగిస్తూ నేడు తీర్పును ఇవ్వడం వల్ల నీతి, నిజాయితీ ధర్మమే గెలిచిందని బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెల్లాల మధుసూదనశర్మ, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నఖాతే శ్యాంప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాంత్ని దేవదాయ ధర్మదాయ శాఖ సలహాదారుగా ఏపీ ముఖ్యమంత్రి నియమించిన వెంటనే కొంతమంది స్వార్థపరులు, బ్రాహ్మణద్రోహులు దేవదాయ ధర్మదాయశాఖ సలహాదారు పదవి చెల్లదని ప్రభుత్వం సృష్టించిన పదవి కాబట్టి వెంటనే ఆ పదవిలో శ్రీకాంత్ని కొనసాగకుండా చూడాలని హైకోర్టును ఆశ్రయించారు. అప్పుడు స్టే విధించిన ఎహకోర్టు విడతల వారీగా విచారణ చేసి పిటీషనర్లు సరైన ఆధారాలు చూపలేక పోవడంతో నేడు హైకోర్టు స్టే ఎత్తివేసి తుది తీర్పు వచ్చేవరకు శ్రీకాంత్ పదవిలో కొనసాగవచ్చని, హైకోర్టు స్పష్టం చేసిందన్నారు. కావునా రాష్ట్రంలోని బ్రాహ్మణుల శ్రేయస్సు, అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే శ్రీకాంత్ పదవి ఉండడం వల్ల అర్చకులకు, పురోహితులకు న్యాయం జరుగుతుందని మధుసూదనశర్మ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

**ఆదోనిటౌన్, జనవరి05, ప్రభాతవార్త;** మండలంలోని హానవాల్ గ్రామం వద్ద ఎల్లెల్సీ కాలువ వద్ద ఇద్దరు కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డారని సెబ్ సీఐ హరిక్రిష్ణ గురువారం విలేకరులకు తెలిపారు. హానవాల్ గ్రామానికి చెందిన ఈశ్వరప్ప , మల్లికార్జున మోటార్ సైకిల్ మీద 288 కర్ణాటక మద్యం ప్యాకెట్లు రవాణణ చేస్తుండగా గుర్తించి వారిని అరెస్టు చేశామన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడులోల ఆదోని సెబ్ ఎస ఐ శివప్రసాద్, డీటీఎఫ్ ఎస ఐ స్వామినాథన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులతో బయలుదేరిన బస్సు

**గడివేముల, జనవరి05, ప్రభాతవార్త ;** కలియుగ వైకుంఠ వాసుని ఉత్తర ద్వార దర్శనం నిమిత్తం గడివేముల మండలంలోని కొరటమద్ది గ్రామం నుంచి తిరుమలకి గురువారంనాడు ఉదయం 6 గంటలకు 49 మంది భక్తులతో కూడిన బస్సు బయలుదేరింది. సమరసత సేవా ఫౌండేషన్ వారి సౌజన్యంతో తిరుమలకు బయలుదేరిన బస్సు యాత్రను గ్రామ సర్పంచ్ ఇడమకంటి నాగేశ్వరరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. భక్తుల గోవింద నామస్మరణంతో భక్తిపారవశ్యంతో బస్సు బయలుదేరింది.

## మంత్రాలయంలోని అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రద్యుమ్నరావు

**మంత్రాలయం, జనవరి 5,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆర్అండ్బి ప్రభుత్వ కార్యదర్శి ప్రద్యుమ్నరావు గురువారం పరిశీలించారు.గతంలో మంత్రాలయాన్ని దత్తత తీసుకొని పలు అభివృద్ధి పనులు చేపట్టారు.సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం,ఆర్టిసి బస్టాండ్ అభివృద్ధి తదితర పనులను చేపట్టారు.ఈ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.నాగలదిన్నె రోడ్డులోని వంతెనను పరిశీలించారు.అనంతరం సర్పంచ్ గ్రామంలో పలు అభివృద్ధి పనులుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.ఇందులో ముఖ్యంగా రాఘవేంద్ర సర్కిల్ నుండినాగలదిన్నె రోడ్డు చివరి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలన్నారు.రాఘవేంద్ర నగర్,రామచంద్ర నగర్లలో సిసి రోడ్లు,డ్రైనేజీ పనులు చేపట్టడానికి నిధులు ఇచ్చి ఆదుకోవాలన్నారు. అనంతర ం శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.మంత్రాలయంలోని సచివాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు.వీరివెంట ఈఓ నాగరాజు,ఏఎస్ఐ ఆనంద్రెడ్డి,పిఆర్ఓ వ్యాసరాజాచారి తదితరులు ఉన్నారు.

## జీఓ1ని రద్దు చేయాలి

**పత్తికొండ, జనవరి 5,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రే విడుదల చేసిన జీఓనంబర్-1ని తక్షణమే రద్దు చేయాలని టిడిపి మాజీ జడ్పి చైర్మన్ బత్తిన వెంకటరాముడు, జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి,బిసి జిల్లా నాయకులు పి పాలేగారు రామానాయుడులు అన్నారు. గురువారం తెదేపా ఆధ్వర్యంలో తెదేపా కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి అంబేద్కర్ సర్కిల్లో జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ1ని తక్షణమే రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబునాయుడుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఈ జీఓను తీసుకొచ్చారని మండిపడ్డారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటివి చేసి ఉంటే నీవు,మీ నాన్న కూడ పాదయాత్ర చేసేవారే కాదని వారు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఇలాంటివి మానుకుని జీఓ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసగౌడ్,గుడిసె నరసింహయాదవ్,తిప్పన్న,లింగం విజయమోహన్రెడ్డి,బత్తిన లోకనాథ్,సింగం శ్రీనివాసులు,సంజప్ప,రామాంజినేయులు, ఉచ్చీరప్ప,రఘుశేఖర్, సోమ్లానాయక్, తిమ్మయ్యచౌదరి,మనోహర్చౌదరి,కాకర్ల రాధాకృష్ణ,శ్రీనివాసులు,మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు,ఎద్దులదొడ్డి శ్రీనివాసులు,శివరాముడు,తిరుపాల్,మోహన్,తిక్క రమేష్, మీరా హుసేన్,ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు పట్టివేత

**తుగ్గలి, జనవరి 4,ప్రభాతవార్త :** తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామశివార్లలో లింగనేనిదొడ్డి రోడ్డుకు ఉన్న హోటల్లో అక్రమంగా నేసే హనుమంతు కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో అతని వద్ద నుండి ఒరిజినల్ చాయిస్ 960,డీలక్స్ విస్కీ 90ఎంఎల్ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా మద్యం ఎవరైనా విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ నరసప్ప,హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ హరిబాబు,నారాయణస్వామి,వినోద్ పలువురు పాల్గొన్నారు.

## 'చంద్రబాబును అడ్డుకోవడానికే జీఓ నెం-1 .. నంద్యాల'

**కొలిమిగుండ్ల, జనవరి 5, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడానికే వైసీపీ ప్రభుత్వం జీఓ నెంబర్-1 తీసుకవచ్చిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని తోళ్లమడుగు, ఉమ్మాయి పల్లెతండా గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు నిర్వహించిన 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో నంద్యాల రామేశ్వరరెడ్డి ముఖ్యథిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఓ నెంబర్-1 ప్రతులను టిడిపి నాయకులు దహనం చేశారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు. మరోవైపు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అని న్నంటా పెరిగిన ధరలు, పన్నులు కారణంగా ప్రజలు పీకల లోతు కష్టాల్లో మునిగి పోయారని నంద్యాల రామేశ్వరరెడ్డి విమర్శించారు. గ్రామ టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి నాగిరెడ్డి, గురుశేఖర్రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వంలోనే ప్రతి పేదవాడికి న్యాయం.. కె.ఎం.డి ఫారూక్

**ఎమ్మిగనూరు క్రైం, జనవరి 05 ప్రభాతవార్త:** ప్రతి పేదవాడికి న్యాయం జరగాలంటే అది ఒక్క టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని పట్టణ ముస్లీం మైనార్టీ అధ్యక్షులు కె.ఎం.డి ఫారూక్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణంలోని 12వ వార్డులో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ మేరకు ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలన పై ప్రతి ముస్లీం ప్రతిఘటించాలని సూచించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడి బ్రిటిష్ పాలన కొనసాగుతుందన్నారు. టిడిపి నాయకులపై, కార్యకర్తలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని మహిళలకు రక్షణ కరువైందని ప్రజలు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో రానున్నది టిడిపి ప్రభుత్వమే అని అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లీం ఆడబిడ్డలకు లక్ష రూపాయలు దుల్హన్ పథకం కింద అందిస్తామని తెలియ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మోసిన్, నాగేస్, బాషా, గట్టు రఫీక్, హజ్రత్ అలీ, రహిమాన్, చాంద్ బాష, టైలర్ నబిసాబ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజనంలో కొత్తమెనూ తప్పనిసరిగా పాటించాలి

**వెల్దుర్తి, జనవరి5,ప్రభాతవార్త :** మధ్యాహ్నభోజనంలో కొత్తమెనూను తప్పనిసరిగా పాటించాలని ఎంఇఓ ఇందిర తెలిపారు.మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలను గురువారం ఆమె ఆకస్మికతనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.ఉపాధ్యాయుల బోధనను,విద్యార్థుల వర్క్బుక్ల కార్యాచరణను ఆమె చూశారు.మధ్యాహ్నభోజనాన్ని ఆమె విద్యార్థులతో కలిసి రుచి చూశారు. కొత్తమెనూను ప్రకారమే వంటలు చేసి విద్యారులకు వడ్డించాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు.పాఠశాల వేళలు పాటించాలని ఉపాధ్యాయులతో ఎంఇఓ అన్నారు. పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు - సీఐ ప్రీతమ్‌రెడ్డి



**బేతంచెర్ల, జనవరి5, ప్రభాతవార్త:** వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఆటోడ్రైవర్లను, ఇతర వాహన చోదకులను సీఐ ప్రీతమ్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని ఆటోడ్రైవర్లకు స్థానిక పోలీస్‌స్టేషన్ నందు రోడ్డు నిబంధనల పై ఆయన అవగాహన కల్పించారు. అధిక లోడ్‌తో వెళ్లడంకాని, అతివేగంగా వెళ్లి ప్రమాదాలకు కారకులైతే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినవారికి జరిమానాలతోపాటు చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రతి వాహన చోదకుడు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రమాదాల నియంత్రణలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు అత్యంత తక్కువగా చోటుచేసుకునే అవకాశం ఉంటుందన్న విషయాన్ని ప్రతి వాహన చోదకుడు గుర్తించాలని ఆయన సూచించారు.

## అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం ; ఎమ్మెల్యే

**ఆదోనిలీగల్, జనవరి05, ప్రభాతవార్త ;** పట్టణంలోని రెండు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం స్త్రీ, చిన్నపిల్లల ఆస్పత్రి, ఏరియా ఆస్పత్రులోఓ అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కార్యక్రమంలో తీర్మానించిన తీర్మానాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆస్పత్రులోఓ నలుగురు మెడికల్ ఆఫీసర్‌లు అవసరముందని, వెంటనే చర్యలు తీసుకుని ఖాళీలను భర్తీ చేయాలని, ఇద్దరు హెడ్‌నర్సులు, స్టాఫ్‌నర్సులు భర్తీ చేయాలని కోరారు. స్త్రీ, చిన్నపిల్లల ఆస్పత్రినందు చికెననషాపులు ఎక్కువగా ఉన్నందున కాలువలు నిండిపోయి దుర్గంధం వస్తోందని, చికెన్ షాపులను పాత బస్టాండు సమీపంలో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ప్రసవానికి వచ్చిన వారికి, సహాయకులకు టాయిలెట్ సౌకర్యం, సులభ్‌కాంప్లెక్ ్స నిర్మమణానికి చర ్లయయు తీసుకోవాలన్నినరు. సహాయకులు నిం‌ద్రించడానికి షెడ్‌ను ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఎమ్మెల్యే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ మాధవీలత, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ఎంపీడీఓ గీతావాణి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డా. మధుసూదన్, నాయకులు గోపాల్‌రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

:-ఆర్‌అండ్‌బి ప్రభుత్వ కార్యదర్శికి ఎంఎల్‌ఏ విన్నపం



**మంత్రాలయం, జనవరి 5, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ఆర్‌అండ్‌బి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆర్‌అండ్‌బి ప్రభుత్వ కార్యదర్శి ప్రద్యుమ్నరావును ఎంఎల్‌ఏ వై. బాలనాగిరెడ్డి గురువారం కోరారు. ప్రద్యుమ్నరావు మంత్రాలయం విచ్చేసిన సందర్భంగా ఎంఎల్‌ఏ స్థానిక అబోడే వసతి గృహంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్చం అందజేసి, దుశ్శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద తుంబళం-బసలదొడ్డి గ్రామాల మధ్య సుమారు 7 కి.మీ, ఎమ్మిగనూరు-కోసిగి వయా మాలపల్లి మీదుగా 7 కి .మీ, కంబళదిన్నె-కల్లుకుంట 10 కి.మీ, కుప్పగల్-ఉరుకుంద 7.6 కి.మీ, కోసిగి-ఉరుకుంద 4 కి.మీ, మాధవరం-ఎం.తాండ 6 కి.మీ, కోసిగి-హాల్వి 8 కి.మీ, జాలవాడి-మంత్రాలయం వయా బూదూరు, సూగూరు 8 కి.మీ, కౌతాళం-హచ్చొళ్ళి 4 కి.మీ, కుప్పగల్-కౌతాళం సుమారు 7 కి.మీ తదితర గ్రామాల రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పలుచోట్ల కల్వర్టు నిర్మాణ పనులకు నివేదికను అందజేశారు. దీనిపై ప్రద్యుమ్నరావు సానుకూలంగా స్పందించి తప్పకుండా నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వీరివెంట వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, నాయకులు జనార్దన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ



**కల్లూరు, జనవరి5, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలంలో కొత్తగా వైఎస్సార్ పెన్షన్ మంజూరైన వారికి గురువారం కల్లూరు మండలంలో 30వ వార్డు శరీన్‌నగర్ పార్క్ నందు, 26వ వార్డు నుండి 35వ వార్డుల లబ్దిదారులతో పెన్షన్ పెంపు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు మేయర్ బి.వై.రామయ్య మరియు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బి.వై.రామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెన్షన్లను పెంచి అవ్వతాతలు, అక్కాచెల్లెమ్మల మొహల్లో ఆనందం పెంచారన్నారు. కోవిడ్ సంక్షోభం నుంచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కోలుకోకపోయిన సంక్షేమ పథకాలు నిరంటంకంగా కొనసాగిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని దేశంలో ఏ రాష్ట్రంలోలేని పెన్షన్లు మన రా ష్ట్రంలోనే అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హత ఉన్నప్పటికి లబ్దిదారులు జన్మభూమి కమిటీ సభ్యుల దయ, దాక్షిణ్యాల పై ఆధారపడాల్సి వచ్చేదన్నారు. నేడు పెన్షన్ కోసం పడిగాపులు కాయాల్సి పనిలేకుండా అర్హత ప్రామాణికంగా ఇస్తున్నామని చెప్పారు. అలాగే ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన పై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గత ప్రభుత్వ హయాంలో పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం అందించే సహాయం అందని ద్రాక్షలాగా ఉండేదన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా స్వయంగా తెలుసుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పాలనకు నాంది పలికారని చెప్పారు. ఎన్నికల ముందు నవరత్నాల పేరుతో ఇచ్చిన అన్ని హామీలను మూడున్నర సంవత్సరాలలో అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుకా, కార్పొరేటర్లు కాశపోగు జయరాముడు, సంగాల సుదర్శన్‌రెడ్డి, సాన శ్రీనివాసులు, దండు లక్ష్మీకాంతరెడ్డి, సాపూరి మాధురి, ఎరుకల వెంకటేశ్వర్లు, సంజన్న, సాపూరి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ప్రకటించి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సి,యం.దే

**నందికొట్కూరు, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే సంక్షేమ పథకాల క్యాలెండర్ ప్రకటించి దానిని అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నియోజకవర్గం శాసనసభ్యులు తోగూరు ఆర్థర్ అన్నారు. గురువారం స్థానిక జైకిసాన్ పార్కులో జరిగిన వై.యస్.ఆర్. పెన్షన్ల కానుక వారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వంలో పింఛన్లు తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారని, జన్మభూమి కమిటీలు అని పచ్చచొక్కవారు చెప్పిన వారికే పింఛన్లు ఇచ్చేవారని, కాని జగనన్న ప్రభుత్వంలో నిజమైన అర్హునికి నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులో ఉన్న ఇచ్చిన హామీ మేరకు రూ.2750కి పెంచి తెల్లవారక ముందే ఇంటికి వాలెంటీర్లు అంధిస్తున్నారని దీంతో దీంతో అవ్వ తాతలకు భరోసా ఇచ్చిన జగనన్నకు అందరు అండగా ఉండాలన్నారు. టెక్నికల్ సమస్యతో కొని పింఛన్లు నిలబడి ఉండ వచ్చునని త్వరలోనే పరిష్కారించి అర్హులైన వారందరికి వస్తాయన్నారు. అలాగే పట్టణ అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని అవసరమైతే సి.యం.ను కలుద్దామన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు గత ప్రభుత్వం నిజమైన అర్హులకు కాకుండా తమ పార్టీ అనుచరులకు మాత్రమే



పించన్లు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్

సంక్షేమ పథకాలు ఇచ్చేవారని, ఇచ్చే రూ.వెయ్యి రూపాయల పించన్ కోసం వృద్దులు, వికలాంగులు గ్రామ పంచాయితీల వద్ద పడిగాపులు కాసేవారని నేడు జగనన్న సచివాలయ, వాలెంటరి వ్యవస్థను ఏర్పాటు చేసి పించన్‌దార్లకు తెల్లవారక ముందే వాలెంటీర్లు తలుపుతట్టి డబ్బులు ఇస్తున్నారని, పించన్లు తొలగించారన్న ప్రచారాన్ని నమ్మవద్దని రీ సర్వే చేసి ప్రతి అర్హునుకి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్, కౌన్సిలర్లు నూతన పించన్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ పుల్లయ్యయాదవ్, మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు మొల్లరబ్బానీ, ప్రశాంతి, కౌన్సిలర్లు క్రిష్ణవేణి, జాకీర్‌హుశ్శేన్, అబ్దుల్‌రవూఫ్, హామీద్, చాంద్‌బాష, రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ షకూరుమియ్య, వైకాపా నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## అవ్వ,తాతల కళ్లల్లో వెలుగు నింపిన ముఖ్యమంత్రి జగన్ : మంత్రి గుమ్మనూరు



పించన్ వారోత్సవాల్లో పాల్గొని పించన్ అందచేస్తున్న మంత్రి జయరాం

**ఆలూరు, జనవరి 5, ప్రభాతవార్త :** పించన్ రూ.2750లకు పెంచడంతో అవ్వ, తాతల కళ్లల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు లబ్దిదారులతో కలిసి అర్హులైన వారికి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ రాష్ట్ర సిఎం జగన్ పాదయాత్రలో పెన్షన్‌లను క్రమంగా రూ.3వేలకు పెంచుకుంటూ పోతామని చెప్పిన మాట ప్రకారం నేడు రాష్ట్రవ్యాప్తంగా అవ్వ, తాతలు, అక్కచెల్లెమ్మలకు నూతన సంవత్సరం కానుకగా పించన్ రూ.250లు పెంచారన్నారు. లబ్దిదారులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పించన్లు పంపిణీ చేసిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పించన్‌ల పెంపు వారోత్సవాల్లో భాగంగా మంత్రి పాల్గొని రూ.2750లతో కొత్త పెన్షన్లను లబ్దిదారులకు అందచేశారు. ఇప్పటివరకు పించన్ పొందడానికి అర్హులుగా ఉండి పించన్ రానివారుంటే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మంత్రి సోదరులు, దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, ఎంపిపి కురువ శ్రీరాములు, వైస్ ఎంపిపి బోయ నాగవేణి, ఎంపిటిసిలు నాగమ్మ, ఎల్లమ్మ, కన్వీనర్ వీరేష్, ఎంపిడిఓ అల్లాబకాష్, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పింఛన్ అందించడమే ప్రభుత్వ ధ్యేయం ; ఎమ్మెల్యే కాటసాని

**గడివేముల, జనవరి05, ప్రభాతవార్త ;** అర్హులందరికీ పింఛన్ అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారంనాడు గడివేములలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన నూతన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నూతన పింఛన్దరులకు పింఛన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం మూడున్నర సంవత్సరాల కాలంలో అవ్వతాతలకు పింఛన్‌లు అందజేసి అండగా నిలిచారన్నారు. అర్హులైన అందరికీ పింఛన్‌లు అందజేస్తామన్నారు. అర్హులై ఉండి పింఛన్‌లు మంజూరు కాని వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలవ్యాప్తంగా 173 నూతన పింఛన్‌లు మంజూరయ్యాయని, మొత్తంగా మండలవ్యాప్తంగా 5715 పింఛన్‌లు అందిస్తున్నామని ఎంపీడీఓ



లబ్ధిదారులకు పింఛన్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

విజయసింహారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయసింహారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓపీఆర్‌డీ కాలిక్‌బాషా, జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, వైసీపీ నాయకులు బిలకల గూడూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, రఘు మాధవరెడ్డి, ఎల్లారెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, బండపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కందువా లేని ప్రచారం.... టిడిపి అభిమానుల్లో అయోమయం



పార్టీ కుండువా లేకుండా ప్రచారం చేస్తున్న దృశ్యం

**నందవరం, జనవరి 5, ప్రభాతవార్తః** రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అదేశాల మేరకు నియోజకవర్గం నుంచి గ్రామాల వరకు వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుపేద ప్రజానీకానికి నష్టం గురించి తెలియపరచడానికి మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే బి వి జయనాగేశ్వర్‌రెడ్డి మండలాల వ్యాప్తంగా నిర్వహించారు. అందులో భాగంగానే మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో వైసీపీ ప్రభుత్వం నుంచి మన గ్రామానికి ఇదేం ఖర్మ కార్యక్రమం టిడిపి నాయకుడు మాజీ ఎంపిపి తనయుడు నారాయణరెడ్డి గత కొన్ని రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్నారు. బుధవారం స్థానిక ఎస్సీ బిసి కాలనీలో కార్యకర్తలు, అభిమానులు ఉల్లాసంగా గ్రామ వీధుల్లో తెలుగుదేశం కందువాను వేసుకొని ఇదేం ఖర్మ కార్యక్రమం ఇంటింటా తిరిగి చేస్తున్నారు. కార్యక్రమానికి హాజరవుతున్నటువంటి గ్రామ నాయకుడు తెలుగు దేశం పార్టీ కందువా లేకుండా ప్రచారం చేయడం గ్రామ టిడిపి కార్యకర్తల్లో, అభిమానుల్లో అయోమయం నెలకొంది. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో మాజీ ఎమ్మెల్యే బివి చేపట్టినప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, బైక్‌ర్యాలీ, బాదుడే బాదుడు కార్యక్రమానికి ఆయన తెలుగుదేశం పార్టీ కందువా లేకుండా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. అదేవిధంగా ఇటీవల జరుగుతున్న ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఆయన రూటే సపరేటు అన్న చందంగా గ్రామంలో పార్టీ కందువా లేని ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చుస్తుంటే వచ్చే ఎన్నికల వరకు ఆయన టిడిపి పార్టీ నాయకుడిగా చేలామణి అవుతార లేక, వేరొక పార్టీ తీర్థం పుచ్చుకుంటారా అని ఆ గ్రామంలోని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ ముఖ ్య నేతలు ఇలాంటి నాయకులను గుర్తించి అట్టివారిపై పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం

### ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**కల్లూరు, జనవరి5, ప్రభాతవార్త:** కల్లూరు మండలంలోని 32వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరియు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతి గడపకు తిరుగుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు మరియు సీఎం చేస్తున్న జనరంజక పాలన మరియు అవినీతిరహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతిఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని మరియు కార్పొరేటర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాన శ్రీనివాసులు మాట్లాడుతూ వార్డు అభివృద్ధి తన లక్ష్యమని వార్డులో ఉన్న ప్రతిఒక్కరికి నవరత్నాలు అందేలా చేశామని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం తాను ఎప్పుడు ముందుంటానని వార్డులో ఏమైనా సమస్యలు వస్తే తనకు తెలపాలని ప్రజలను కోరారు. అర్హత ఉన్న ఏమైనా పథకాలు అందని పక్షంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అందేలా చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సందెపోగు శివ, 35వ వార్డు కార్పొరేటర్ కాపూరి మాధురి, కాపూరి వీరయ్య, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు మరియు పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో వైకాపా వర్గీయుల మధ్య ఘర్షణ



**పగిడ్యాల, జనవరి 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాలలో గురువారం వైకాపా నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. కొత్తగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేయడానికి ఎంఎల్‌ఏ తొగురు అర్థర్ హజరయ్యారు. వేదికమీద పిలుస్తున్న నేపథ్యంలో ఎంఎల్‌ఏ వర్గీయుడు ప్రోటోకాల్ ప్రకారం వేదికిమీదకు పిలువాలనీ ఎంపిడీఓను అన్నారు. అందరిని అలాగే పిలుస్తామనీ సమాధానం ఇచ్చారు. ఈనేపథ్యంలో శాప్ చైరె ్మన్ సిద్దార్థరెడ్డి వర్గీయుడు ప్రోటాకాల్ గురించి ఏమితెలుసనీ అన్నారు. వైకాపాలో మొదటి నుంచి మేము ఉన్నాము, మీరు మధ్యలో వచ్చి తమను మాట్లాడుతారాఅనీ ఎంఎల్‌ఏ వర్గీయుడు అనడంతో ఇరువురి మధ్యత వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ వేదిక మీద ఇలా చేయడం మంచిదికాదనీ ఎంఎల్‌ఏ సర్దిచెప్పారు. అనంతరం అక్కడి నుంచి ఎంఎల్‌ఏ వర్దీయుడు వెళ్లిపోయారు. అక్కడే వున్న ఎస్ఐ నాగార్జున సమస్య సద్దుమణిగేందుకు స్టేషన్‌కు పిలిపించారు. ఉభయులు అక్కడి నుంచి ఇంటికి వెళ్తున్న నేపథ్యంలో మార్గమధ్యంలో స్టేషన్‌కు సమీపంలో ఎంఎల్‌ఏ వర్గీయుడైన జయరామిరెడ్డి వాహన్ని అడ్డుకుని సిద్దార్థరెడ్డి వర్గీయులు దాడీకి పాల్పడటంతో గాయపడిని జయరామిరెడ్డిని స్వల్పంగా గాయాలకు గురైన ఉదయకిరణ్‌రెడ్డిని అసుపత్రికి పోలీసులు తరలించారు. ఉదయకిరణ్ రెడ్డి కారు ధ్వంసమైంది. సంఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

## రీ సర్వే వల్ల రావణకాష్టంగా మారుతున్న రాష్ట్రం..మురహరి రెడ్డి

**ఎమ్మిగనూరు జనవరి 05 ప్రభాతవార్త:** భూ రీ సర్వే వల్ల రావణకాష్టంగా మారుతుందని ఎమ్మిగనూరు బిజెపి ఇంచార్జీ కేఆర్. మురహరి రెడ్డి పేర్కోన్నారు. గురువారం స్వగృహం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న భూ రీ సర్వేలో నమోదవుతున్న అసలైన భూ యజమానుల వివరాలు తప్పులు తడకగా ఉన్నాయన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధలు ఒత్తిడితో స్థానిక అధికారులు నిజమైన యాజమానుల పేర్లు కాకుండా వైసిపి మద్దతు దారులకు, కార్యకర్తల పేర్లు నమోదు చేయడం వల్ల ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో భూ వివాదాలు సృష్టించి సామాన్య ప్రజల కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.



రాజకీయ నాయకులు, కొందరు అవినీతి అధికారులు చేసే తప్పులు వల్ల పేద ప్రజలు పోలీస్ స్టేషన్ల చుట్టూ, కోర్డుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులకు గురికావల్సి వస్తుందన్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి విఆర్వో, వీఏఓలు అవినీతికి పాల్పడుతున్నారని బహిరంగంగా తెలియచేస్తున్నారు. కాబట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి నీతి నిజాయితీగల అధికారులను నియమించి భూ రీ సర్వే నమోదు కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని తెలియచేశారు.

## ఆటో ఢీ విద్యార్థినికి గాయాలు

**కోడుమూరు, జనవరి 5, రూరల్ (ప్రభాతవార్త) ః** స్థానిక జిల్లా పరిషత్ బాలకల ఉన్నత పాఠశాల క్రీడా మైదనాంలో ఆటలు ఆడుకుంటున్న 4వ తరగతి విద్యార్థి ఐశ్వర్యను ఆటో ఢీ కొట్టి అక్కడ నుంచి పారారయ్యాడు. ఈ ప్రమాదంలో విద్యార్థికి కాలుకి తీవ్ర గాయమైంది. ఈ విషయం తెలుసుకున్న అక్కడ ఉన్న ఉపాధ్యాయ బృందం హుటా హుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న వైద్యులు వెంటనే విద్యార్థికి తగిలన గాయానికి చికిత్సలు చేశారు. ప్రమాద సంఘటనను తెలుసుకున్న ఆ విద్యార్థి తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలివచ్చారు. తన చిన్నారిని గాయం చేసి ఉడాయించిన ఆటోను వెంటనే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని వారు స్థానిక పోలీసులను కోరుతున్నారు. ఎంతో కాలం నుంచి పాఠశాల సమయంలో విద్యార్థులు ఆటలు ఆడుకునే ఆట స్థలాల్లో ప్రైవేటు వాహనాలు అడ్డుఅదుపు లేకుండా తిరుగుతున్నాయి. వీటిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్ల ఆట స్థలాలలో వాహనాల జోరు పెరిగింది. అందుకే ఇక్కడ విద్యార్థులకు తరుచు ప్రమాదాలకు గురౌతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారు. ఈ సంఘటనలు మళ్లీ పునఃరావృతం కాకుండా క్రీడా మైదానంలోకి ప్రైవేటు వాహనాలు రాకుండా చూడాలని వారు కోరుతున్నారు.

## కామ్రేడ్ సూర్యనారాయణ ఆశయాలకై కృషి చేద్దాం - సీఐటీయు నాయకులు

**బేతంచెర్ల, జనవరి5, ప్రభాతవార్త:** కార్మికుల కోసం ప్రాణత్యాగాలకు సైతం లెక్కచేయకుండా కృషిచేసిన కామ్రేడ్ సూర్యనారాయణ ఆశయాల సాధన కోసం ప్రతి కార్మికుడు పనిచేయాలని సీపీఎం, సీఐటీయు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సూర్యనారాయణ 35వ వర్ధంతి సందర్భంగా లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులరి ్పంచారు. అనంతరం సిమెంట్‌నగర్‌లోని సూర్యనారాయణ సూ ్తపం వద్దకు చేరుకుని పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బేతంచెర్లలో లారీ యూనియన్ ఏర్పడేందుకు కృషిచేసిన సూర్యనారాయణ సేవలు మరువలేనివన్నారు. అలాగే సిమెంట్‌నగర్‌లోని పాణ్యం సిమెంట్ కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. గత 35సంవత్సరాల క్రితం కాంగ్రెస్ నాయకులు కొందరు కాపుకాసి హత్య చేశారని వారు గుర్తు చేశారు. ఆయన ఎన్నో కలలు కన్న కార్మికుల శ్రేయస్సు కోసం ప్రతిఒక్కరు ఉద్యమించాలని వారు కోరారు. ఆయా కార్యక్రమాలలో సీపీఎం, సీఐటీయు వాటి అనుబంధ సంఘాల నాయకులు వై. బి. వెంకటేశ్వర్లు, బాలయ్య, రామాంజనేయులు, శేషు, వలువురు కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఆదర్శ అంగన్‌వాడీ సహ కన్వీనర్‌గా సురవరం గీతా మాధురి

**కర్నూలు జిల్లా పరిషత్, జనవరి 5, ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర ఆదర్శ అంగన్‌వాడీ సహ కన్వీనర్‌గా సురవరం గీతా మాధురిని నియమించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాల మేరకు మహిళా మోర్చా రాష్ట్ర అధ ్యక్షురాలు నిర మ్లలా కిషోర్ రాష్ట్ర సంస్థాగత కమిటీలో నియమించారు. ఈ కమిటీలో ఆదర్శ అంగన్‌వాడీ సహ కన్వీనర్‌గా సురరవరం గీతా మాధురిని నియమిస్తూ ఉత్తర్వులు అందాయి. ఈమె గతంలోమహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా రాష్ట్ర కమిటీలో పని చేశారు. ఈ సేవలకు గుర్తింపుగా గీతా మాధురికి ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకంపై పార్టీ శ్రేణులు హర్షం వ ్యక్తం చేశారు.

## కోడుమూరులో మహారుద్ర చండియాగ మహోత్సవం

కోడుమూరు, జనవరి 5 (ప్రభాతవార్త) ః స్థానిక ధర్మపురిక్షేత్ర ఆలయ సన్నిధిలో ఈ నెల 6వ తేదిన మహారుద్ర, చండియాగ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీధర్మశాస్త్ర ఆలయ కమిటి నిర్మాహుకులు గురుస్వాములు చిట్టిబాబు, గంగాధర్, జీతూరి రవిలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోనే ప్రపథమముగా కోడుమూరులో నిర్వహిస్తున్నామన్నారు. ఆరోజున ఉదయం 6.45 గంటలకు గణపతి పూజ, పుణ్యాహ వాచనం, దిగ్బంధనం, రక్షాబంధనం, దీక్షాధారణ, అగ్నిప్రతిష్టాపన, 13 అధ్యాయమాలు, 700 మంత్రములు, మరియు మహారుద్ర మంత్రంలచే విశేషమైన హోమయాగంలు పుర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. దేవతలకే వరాలను ప్రసాదించిన జగన్మాతమహాచండీదేవి, ప్రస్తుత కలియుగంలో చండీదేవి ఆరాధనా యజ్ఞం అత్యంత విశేష ఫలవంతమైనదన్నారు. ఇంతటి విశేషమైన మహారుద్ర చండీయాగం కార్యక్రమానికి భక్తులు విశేషంగా పాల్గొనాలని నిర్వాహుకులు వెళ్లడించారు. ఈ మహాయాగంలో పాల్గొనాల్సిన వారు ముందుగా వారి పేరు, గోత్ర నామాలు నమోదు చేసుకోవాలని సూచించారు. చండీయాగం కార్యక్రమాల అనంతరం ఇక్కడకు వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు భాస్కరరెడ్డి, కిరణ్‌శెట్టి, కాటెగారి గోపి, మల్లి, ప్రకాష్, బాబుస్వామి, శివస్వాములు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ ఎప్పుడు సీఎం గారూ....

**ఓర్వకల్, జనవరి05, ప్రభాతవార్త ;** తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని టీడీపీ జిల్లా సీనియర్ నాయకులు విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. ఈ మేరకు నన్నూరులో పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి గౌరుచరితారెడ్డి ఆదేశాల మేరకు తెలుగు యువత ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి నిరుద్యోగులతో సమావేశం నిర్వహించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అధికారం వచ్చిన వెంటనే 2.30 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మాట తప్పారని, గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగభృతిని రద్దు చేశరని, వచ్చే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నిరుద్యోగులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పాణ్యం బీసీ సెల్ అధ్యక్షులు విజయుడు, మాజీ ఉప సర్పంచ్ నాగేశ్వరరావు, పార్టీ నాయకులు దాసరి శేఖర్, పార్టీ మైనార్టీ నాయకులు షేక్‌నూర్‌అహ్మద్, షేక్‌షేరా, వడ్ల బాషా, ప్రతాప్‌రెడ్డి, అయ్యన్న, ముని ఈశ్వరయ్య, పబ్బతి శివ, వెంకటరాముడు, నాగ ద్దయ్య, వార్డు సభ్యులు షేక్‌షేరు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయి - ఎమ్మెల్యే

**మహానంది, జనవరి 5, ప్రభాతవార్తః** సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందుతున్నాయని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. గురువారం గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి రెండవరోజు వచా ్చరు. వచ్చిన ఆయనకు మండల వైసీపీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎక్కడైనా సమస్యలుంటు తమ దృష్టికి తేవాలని వాటిని పరిష్కరించేందుకు అధికారులు నాతోపాటు ఉన్నారని తెలిపారు. గాజులపల్లె ఉన్నత పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ట్రైసైకిళ్లు, వినికిడి మిషన్లు, విల్‌చైర్లు పంపిణి చేయడం జరిగింది. ప్రజలకు ఇన్ని సంక్షేమ పథకాలు ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు అశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, పుల్లయ్యయాదవ్, గోపవరం సొసైటి చైర్మన్ రామకృష్ణుడు, తహశీల్దార్ జనార్ధన్‌శెట్టి, ఎంపిడిఓ శివనాగజో ్యతి, వైసీపీ నాయకులు అధికారులు పాలొ ్గన్నారు.

## ఎపి భారతీ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులుగా యెల్లటూరు అరుణారెడ్డి

**కర్నూలు జిల్లా పరిషత్, జనవరి 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ భారతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలుగా యెల్లటూరు అరుణారెడ్డిని నియమిస్తూ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నిర్మల కిషోర్ గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలుగా పార్టీక సేవలందించిన అరుణా రెడ్డికి రాష్ట్ర కమిటీలో చోటు దక్కింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదుకుక్షేత్ర స్థాయిలో అరుణా రెడ్డి తన అనుచరగణంతో పని చేశారు. ఆమెకు రాష్ట్ర కమిటీలో చోటు దక్కడంపై అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా నియమించినందుకు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్‌కి, మధుకార్ జీ, రాష్ట్ర అధ్యక్షులు సోము వీరరాజు, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గీతా మాధురికి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతను పార్టీ సిద్దాంతాలకు కట్టబడి పని చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నిబద్ధతతో కలిగి ఉంటానని అన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - ఎంఎల్‌ఏ తొగురు



ప్రసంగిస్తున్న ఎంఎల్‌ఏ అర్థర్

**పగిడ్యాల, జనవరి 5,ప్రభాతవార్త :** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌ఏ తొగురు అర్థర్ అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాల గురువారం నూతనంగా మంజూరైన పెన్షన్లను సర్పంచ్ పెరుమాల శేషన్న అధ్యక్షతన ఎంఎల్‌ఏ తొగురు అర్థర్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అర్హత కలిగిన వృద్దులకు, వికలాంగులకు వితంతువులకు పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. సిఎం జగనన్న ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రజల సంక్షేమం కోసం సిఎం జగనన్న నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఒర్వలేక ప్రతిపక్షాలు అసత్యఆరోపణలు చేస్తున్నారన్నారు. అయితే ప్రజలు నమ్మెపరిస్థితిలో లేరన్నారు. ప్రభుత్వం ప్రజలసంక్షేమం కోసం చేపట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ ఎంఎల్‌ఏ తొగురు అర్థర్ అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మల్లేశ్వరి, మండల ఉపాధ్యక్షురాలు అరుణమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ రమాదేవి, మాజీ జెడ్పీటిసి నానగిరెడ్డి, తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివీ రమణ, ఈఓఆర్‌డి పుల్లయ్య, ఎపిఎం శ్రీనివాసులు వైకాపా నాయకులు, కార్యకర్తలు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్తక్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎస్ఐ మల్లికార్జున

**తుగ్గలి, జనవరి 5,ప్రభాతవార్త :** వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2023క్యాలెండర్‌ను తుగ్గలి మండల వార్త విలేకరి విజయ్ ఆద్వర్యంలో గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మల్లికార్జున,ఏఎస్ఐ నరసప్పల చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ మల్లికార్జున మాట్లాడుతూ నిత్యం వాస్తవాలను ప్రచురిస్తూ,వాస్తవికతకు నిదర్శనంగా వార్త తెలుగు జాతీయ దినపత్రిక ఉందన్నారు. సైదాంతిక విలువలతో వార్త దినపత్రిక ముందుకెళో_ందన్నారు. శ్రామికులు,సామాన్యుల పక్షాన అక్షర రూపంలో నిలదీస్తూ వార్త దినపత్రిక వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వార్త తెలుగు జాతీయ దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జీఓనంబర్ 1ని వెంటనే రద్దు చేయాలి

**- టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**



**ఆదోని రూరల్,జనవరి 5,ప్రభాతవార్త :** జగన్‌రెడ్డి కక్షసాధింపు చర్యలు మానుకుని జీఓనంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. కుప్పంలో జరిగిన సంఘటనలో భాగంగా గురువారం మండల పరిధిలోని విరుపాపురం గ్రామంలో టిడిపి ఆద్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపిలో ర్యాలీలు,బహిరంగ సభలు,సమావేశాలు,రోడ్‌షోలు జరపకూడదని రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఇటీవల టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను,రోడ్‌షోలకు ప్రజలు ప్రాంతాలకు అతీతంగా వెళ్లిన ప్రతిచోట బ్రహ్మరథం పడుతున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏం చేయాలో తెలియక రాత్రికిరాత్రే ఈజీఓను పాస్ చేశాడన్నారు. ఈ సంఘటనలో వైసిపి ప్రమేయం ఉందని ప్రజలందరు గమనిస్తూనే ఉన్నారన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులను కాదని ర్యాలీలు,రోడ్డు షోలకు అనుమతులు లేకుండ చేయడం ఈ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. జగన్‌రెడ్డి కనుసన్నల్లోనే టిడిపి శ్రేణులపై పోలీసుల లాఠీచార్జ్ జరుగుతోందన్నారు. కుప్పంలో ప్రజాస్వామ్యాన్ని జగన్‌రెడ్డి ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు,సర్పంచ్‌లు,మాజీ సర్పంచ్‌లు,మాజీ కౌనిల్సర్లు,మాజీ ఎంపిటిసిలు,గ్రామ,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## వైద్యశాల ఆవరణలో ఐరన్ బారికేట్లు

**కర్నూలు క్రైమ్,జనవరి,05,ప్రభాతవార్త :-** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో ఉన్న పాత భవనాల కూల్చివేసి నాడు నేడులో నూతన ఐపి బ్లాక్ పనులు వలన పేషెంట్స్‌కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్యశాల ఆవరణలో ఐరన్ బారికేడ్లను అమర్చినట్లు సూపరిడెంట్ డా.ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణలో ఎంసి బ్యాక్ సైడ్‌లో ఉన్న ఎనిమిది అడుగుల లోతులో మట్టి గుంత తవ్వే పనులు మొదలయ్యాయి. అక్కడకు ఎవ్వరు పోకుండా ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండి అటువైపు ఎవ్వరినీ పోకుండా పర్యవేక్షించాలని సెక్యూరిటి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.బారికేడ్ల లోపల అనుమతి ఉన్నవారికి తప్ప ఇతరులు ఎవరికి లోపలికి రానీయకుండా పటిష్టమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.పాత భవనాల డిమాలిష్ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వరరావు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా.శివబాల నగాంజన్ ఆసుపత్రి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే ఎన్నికల్లో బనగానపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తాం

**- వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**- చల్లా,కాటసాని,ఎర్రబోతుల,బిజ్జం,కర్రా కుటుంబాలు ఎప్పుడు ఒక్కటేనన్న ఎమ్మెల్యే**

**బనగానపల్లె,జనవరి5,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం పొదుపు భవనంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా అబ్జర్వర్స్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి,మాజీ మంత్రి రామ సుబ్బారెడ్డి,నియోజకవర్గ అబ్జర్వర్ అబ్జల్‌ఖాన్‌లు హాజరుకాగా బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులందరూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వచ్చే 2024ఎన్నికల్లో బనగానపల్లె నియోజకవర్గంలో చల్లా,కాటసాని,బిజ్జం,ఎర్రబోతుల కుటుంబాలు సహాయ సహకారాలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగుర వేస్తామని ఆయన తెలిపారు.బనగానపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తల సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తున్నానని ప్రజల దీవెనలు,కార్యకర్తల అండదండలతోనే 2019ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందని ఆయన చెప్పారు.ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వము ్మ చేయకుండా నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన చెప్పారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏవైతే హామీలు ఇచ్చారో ఆ హామీలను తూచ తప్పకుండా నెరవేర్చడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.అమ్మఒడి,రైతుభరోసా, జగనన్న చేయూత,వైఎస్సార్ ఆసరా,వైఎస్సార్ నేతన్న నేస్తం,జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన,వసతి దీవెన లాంటి ఎన్నో మహోత్తరమైన పథకాలు పార్టీలకు,కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా ఆంధ్రప్రదేశ్‌లోని 175స్థానాలకు 175 స్థానాలు గెలిపించాలని నాయకులకు,కార్యకర్తలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు.ముఖ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అతిథులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలు,నాయకులే బలమని వారు పేర్కొన్నారు.కరోనా కష్టకాలంలో కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఆయన చెప్పారు.బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె,అవుకు,కొలిమిగుండ్ల మండలల్లో నాపరాతి పరిశ్రమ పై కొన్ని వేల కుటుంబాలు జీవనాధారం చేస్తున్నారని వారన్నారు.మైనింగ్ పై సెస్ తగ్గించడానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని ఖచ్చితంగా మైనింగ్ పరిశ్రమను ఆదుకుంటామని వారు చెప్పారు.బనగానపల్లె నియోజకవర్గంలో నాయకులు,కార్యకర్తలు ఐకమత్యంగా ఉండి వైఎస్సార్‌సీపీ జెండాను రెపరెపలాడించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాటసాని కుటుంబీకులు,చల్లా కుటుంబీకులు,కర్రా కుటుంబీకులు,ఎర్రబోతుల కుటుంబీకులు,వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి,నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రివిజన్-2023 తుది ఓటర్ల జాబితా విడుదల

**భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ**

**- జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు**




**కర్నూలు, జనవరి 5, ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్-2023 కింద తుది ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు విడుదల చేశారు.. గురువారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఓటర్ల జాబితా సవరణ)అంశంపై పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితా సవరణ కొరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహిస్తూనే ఉంటాం, అదే విధంగా ఈ సంవత్సరం కూడ ప్రతి ఏడాది లాగే అక్టోబర్ 1వ తేదీన మొదలు పెట్టి జనవరి 4వ తేదీన పూర్తి చేసి ఈరోజు అనగా జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఏడాది స్పెషల్ సమ్మరీ రివిజన్ కి సంబంధించి భారత ఎన్నికల సంఘం నుండి వచ్చిన తుది జాబితాను ప్రతి యొక్క నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో, తహశీల్దార్ కార్యాలయలలో ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ స్పెషల్ సమ్మరీ రివిజన్ లో కొత్తగా 48,416 మంది ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని 92,439 మందిని తొలగించడం జరిగిందని తెలియచేశారు. తొలగించడం అంటే ఒకే వ్యక్తికి రెండు నియోజకర్గాలో ఉండడం గాని లేదా రెండు పోలింగ్ కేంద్రాల్లో ఉండడం గాని, చనిపోయిన వ్యక్తులవి మరియు శాశ్వత వలసలో వెళ్ళిన వారిని గ్రౌండ్ లెవెల్లో పరిశీలించి తొలగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గారు స్పష్టం చేశారు. నవంబర్ 9 నుండి జనవరి 4 వరకు నిర్వహించిన ముసాయిదా ఓటర్ల జాబితాకు గాను 28,579 మంది ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని అలాగే 365 మందిని తిరస్కరించడం జరిగిందని తెలియచేశారు. కర్నూలు జిల్లా తుది ఓటర్ల జాబితా కి సంబంధించి 2184 పోలింగ్ కేంద్రాలలో 19,40,628 మంది ఓటర్లు ఉన్నారని అందులో 9,65,685 మంది పురుషులు కాగా 9,74,649 మంది మహిళలు ఉన్నారని మరియు ఇతరులు 294 మంది ఉన్నారని జిల్లా కలెక్టర్ తెలియచేశారు. గతంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఏడాదికి ఒక్కసారి జరిగేది అని కానీ ఇప్పుడు ఎలక్షన్ కమీషన్ ఇండియా వారు ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి స్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహించేలా అవకాశం కల్పించిందని తెలియచేశారు. ఓటర్ గా నమోదు చేసుకోవడానికి మరియు రద్దు చేయించుకోవడానికి దరఖాస్తులు ఇవ్వచ్చు అని జిల్లా కలెక్టర్ తెలియ చేశారు. ఓటర్ మరియు ఆధార్ అనుసంధానం ప్రక్రియ కూడ 63 శాతం పూర్తి అయింది అని అర్బన్ ప్రాంతాల్లో 40 శాతం జరిగిందని ఆ యొక్క ప్రక్రియ కూడ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పత్రికలలో "వార్త" దినపత్రిక ఘనాపాటి..



**-ఎంపీ, కలెక్టరు, ఎస్పీ, జేసి, డిఆర్వో, అడిషనల్ ఎస్పీ, డిఐపిఆర్ఓ, డిఎఓ**

**నంద్యాల, జనవరి 5, ప్రభాతవార్తః** గత నాలుగు దశాబ్దాల కాలంగా నిజాయితీకి నిలువుట్టదంగా నిలిచిన వార్త జాతీయ దినపత్రిక 2023 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, జాయింట్ కలెక్టరు నిశాంతి, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య, అడిషనల్ ఎస్పీ, అడ్మిన్ ఆర్ రమణ, డిఐపిఆర్ఓ జయరావు, జిల్లా వ్యవసాయ అధికారి తాళ్లూరు మోహన్‌రావులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలికితీసి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచిన వార్తపత్రిక అని పేర్కొన్నారు. ప్రజాసమస్యలను వెలుగులోకి తెస్తు ప్రజలకు అధికారులకు అనుసంధానంగా నిలిచేందుకు ఈ పత్రిక కృషిచేస్తుందన్నారు. నిజాయితీగా వార్_తలు రాస్తు ప్రజల అభిమానాన్ని చురగొందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరాలంటే మీడియా ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. గత 40 సంవత ్సరాలుగా వార్త సంస్థ యజమాని శ్రీ గిరీష్ సంఘీ గారు అధ్వర ్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు గౌరవ్ సంఘీ గారు సారథ్యంలో దినపత్రిక అంచలంచలుగా ఎదుగుతుంది. రాజకీయాలు, వర్గాలు, కులమతాలకతీతంగా ప త్రికారంగంలో తనదైన వ్యవహారశైలీలో జర్నలిజానికి వున్న గౌరవానికి మరింత ఇనుమడింపచేయడంలో వార్తదినపత్రిక ప్రత్యేకతను సంతరించుకుంటు వస్తుంది. శాస్త్రసాంకేతిక అందుకుంటూ శాటిలైట్‌ను ఉపయోగించుకొని వార్తలను పంపించిన ఘనత ఎప్పటికే వార్తకే చెందుతుందన్నారు. జిల్లా మేనేజర్ సారాన బసవ అధ్వర్యంలో జిల్లాలో ప్రకటనల నిపుణులు మధు, శ్రీనివాసులు, సర్క్యులేషన్ ఇన్‌చార్జీ వెంకట్‌నాయక్, డెస్క్ ఇన్‌చార్జీ మధు, రంజిత్‌ల అధ్వర ్యంలో జిల్లాలో వార్తపత్రిక అభివృద్ధి దిశలో పయనిస్తుంది. క్యాలెండర్ల పంపిణి కార్యక్రమంలో నంద్యాల ఆర్‌సి ఇన్‌చార్జ్ పిట్టం నాగవర్ధన్‌రెడ్డి, రిపోర్టర్లు జయప్రకాష్, కనకరాజు, సుబ్బరాయుడు, జ్ఞానవరంలు పాల్గొన్నారు.

**బైరెడ్డిసిద్ధార్థరెడ్డి సహకారంతో నిరంతరం**

## గ్రామాభివృద్ధికి పాటుపడతాం

**- సర్పంచ్ ఉషారాణి**



సర్పంచ్ ఉషారాణి, సర్వేశ్వరరెడ్డిలను సన్మానిస్తున్న సిబ్బంది, ప్రజలు

**మిడుతూరు, జనవరి05, ప్రభాతవార్త ;** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సహాయ సహకారంతో గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతామని గ్రామ సర్పంచ్ ఉషారాణి అన్నారు. మండలంలోని నాగులూటి గ్రామ సచివాలయం నిర్మాణం రాష్ట్రంలో ఎక్కడాలేనివిధంగా పూర్తి చేసి సీఎంతో ప్రశంసలు పొంది మొదటి వార్షికోత్సవం పూర్తి అయిన సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉషారాణి, వైకాపా నాయకులు సర్వేశ్వరరెడ్డిలను గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడానికి గ్రామప్రజల కోసం గ్రామ సచివాలయ భవనం పూర్తి చేయడం జరిగిందన్నారు. సీఎం జగన్ లబ్ధిదారులకు కొత్త పింఛన్‌లు మంజూరైన సందర్భంగా వాటిని పంపిణీ చేశామన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ పాలనలో ప్రతిఒక్కరూ ప్రత్యక్షంగా పరోక్షంగా లబ్ధి పొందుతున్నారని, రాష్ట్ర ప్రగతి కోసం కష్టపడి పనిచేస్తున్న సీఎంకు మనమంతా కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నాగులూటి గ్రామానికి మంజూరైన 16 కొత్త పింఛన్‌లను సరప ంచ్ ఆద్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నాగ తులసిరెడ్డి, ఉప మండల అధ్యక్షుడు నభిరసూల్, ఉప సర్పంచ్ యశోదమ్మ, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, చిన్నపుల్లారెడ్డి, ఎల్లారెడ్డి, అబ్దుల్‌కరీం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వాస్తవాలు ప్రచురించే పత్రికలకే**

## మనుగడ సాధ్యం ; సీఐ



**ఆదోనిటౌన్, జనవరి05, ప్రభాతవార్త ;** వాస్తవాలను ప్రచురించే పత్రికలకే సమాజంలో మనుగడ ఉంటుందని త్రీటౌన్ సీఐ శ్రీరామ్, శ్రీరామ్, టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్, ఆదోని జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్ప పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం వార్తా దినపత్రిక నూతన క్యాలెండన్‌ను సీఐల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ వార్తా దినపత్రికకు పాఠకుల ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందన్నారు. పాత కాలం నుంచి నేటి కాలం వరకు ఒకే పంథాలో వాస్తవాలను ప్రచురిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తూ పత్రికా రంగంలో తనదైన శైలిలో వార్తా దినపత్రిక ముందుకెళ్తోందని పత్రిక సేవలను కొనియాడారు. ఈ





కార్యక్రమంలో వారా దినపత్రిక రిపోర్టర్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి విద్యాభోదన అందించాలి



మద్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న డిఈఓ రంగారెడ్డి

**దేవనకొండ,జనవరి 5,ప్రభాతవార్త :** విద్యార్థులకు మంచి విద్యాభోదన అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని మెయిన్ పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి మద్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పాఠశాల పరిశుభ్రత,విద్యార్థుల క్రమశిక్షణ మంచిగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట ఎంఈఓ రంగస్వామి,ప్రధానోపాధ్యాయులు ఎస్ఎండి భాషా వున్నారు.

## అన్నప్రసాద వితరణపై శ్రద్ధ వహించాలి : ఈఓ లవన్న



స్టాకు గొడౌన్‌ను పరిశీలిస్తున్న ఈఓ లవన్న

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి05,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంకు మల్లన్న దర్శనార్థం వచ్చే భక్తులకు అన్నప్రసాద వితరణపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న సంబంధిత విభాగం పర్యవేక్షకురాలు దేవికను ఆదేశించారు.ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ భవనంను గురువారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అదే విధంగా అన్నప్రసాద వితరణ భవనంలో భక్తుల కోరకు సిద్ధం చేసిన వంటకాలను స్వయనా పరిశీలించారు. రోజువారి మెనూను ముందస్తుగా రూపొందించుకోని తదనుగుణంగా వంటకాలను తయారు చేస్తుండాలని పర్యవేక్షకురాలు దేవికను ఆదేశించారు. సాయంకాలం వితరణ చేసే అల్పాహారంలో సమయానుకూలంగా ఇడ్లీలను కూడా అందజేయలన్నారు.గతంలో కోనుగోలు చేసిన చపాతి తయారీ య ంత్రానికి వెంటనే మరమత్తులు చేయించాలని ఈఈ రామకృష్ణను ఆదేశించారు.ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుంచి వచ్చే భక్తుల సంఖ్యా అధికంగా ఉండే రోజులలో చపాతీలను అందజేస్తుండాలన్నారు.భక్తులకు అందించే అన్నప్రసాద వితరణ సజావుగా జరిగేటట్లు పర్యవేక్షింస్తుండాలన్నారు. అన్నదాన మందిరంలో శుచీ శుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ప్రతిరోజు కూడా భక్తులతో మాట్లడుతూ అన్నప్రసాద వితరణపై వారి అభిప్రాయాలను మరియు సూచనలను కూడా తీసుకుంటుండాలని పర్యవేక్షకురాలను ఆదేశించారు.ఈ పరిశీనలో డిఈఈ నరసింహారెడ్డి,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాస్తున్న వార్త జాతీయ దినపత్రిక







**హొళగుంద,జనవరి 5,ప్రభాతవార్త :** నిజాలను నిర్భయంగా రాస్తున్న దినపత్రిక వార్త జాతీయ దినపత్రిక అని తహశీల్దార్ హుసేన్‌సాబ్,ఎంపిడిఓ దాసునాయక్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. ఆలూరు ఆర్‌సి ఇంచార్జ్ హెచ్ విరుపాక్షి ఆద్వర్యంలో గురువారం మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక తహశీల్దార్,ఎంపిడిఓ,పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు మరియు వైసిపి నాయకులతో వార్త 2023నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,సర్పంచ్ తనయుడు పంపాపతిలు మాట్లాడుతూ పత్రికారంగంలో వార్త దినపత్రిక అంచలంచెలుగా ఎదిగి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుందన్నారు. తనదైన శైలిలో నిజాలు నిర్భయంగా రాస్తూ ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిలా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దినోజ్,వైసిపి మండల కన్వినర్ షఫీవుల్లా,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ కోగిలతోట శేషప్ప,సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున,సీనియర్ అసిస్టెంట్ రవి,పెద్దహ్యాట మల్లయ్య,కోఆప్షన్‌మెంబర్ సాయిభేష్,వీరేష్,నాగరాజు,పెద్దహ్యాట మల్లికార్జున,హెబ్బటం ఎంపిటిసి ఉరుకుందప్ప,ఇంగళదహాల్ మల్లికార్జున,దుర్గాప్రసాద్,శంకిరి,హొళగుంద మండల విలేకరి ముదస్సర్ పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

**సిబెళగల్,జనవరి5,ప్రభాతవార్త:** సిబెళగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన వైఎస్సార్ పెన్షన్లను కోడుమూరు శాసనసభ్యులు జె.సుధాకర్ గురువారం లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్ మాట్లాడుతూ మండలంలో నూతనంగా 276 మందికి వైఎస్సార్ పెన్షన్లు మంజూరయ్యాయని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అవ్వతాతలకు,అక్కాచెల్లమ్మలకు పెన్షన్‌ను పెంచారని ఆయన తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పెన్షన్లు రావాలంటే జన్మభూమి కమిటీల దయదాక్షిణ్యాలు ఉండాలని కాని వైసీపీ ప్రభుత్వంలో అర్హత ఉంటే కులాలకు,మతాలకు,రాజకీయాలకు అతీతంగా పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే అందాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అందుకు ప్రతిఒక్కరు వైసీపీకి ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి బొంతల మునెప్ప,జెడ్పీటీసీ గిరిజోన్,మండలంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,మండలస్థాయి అధికారులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.